స్థాపితము: 1925 రిజిస్టర్ నెం ఎ 92

గోలకొండపత్రిక

సంపాదకుడు: ఎన్. నరోత్తమరెడ్డి. ఎం.ఏ

సంపుటి: 14 సంచిక: 78 : : హైద్రాబాద్, సోమవారం 27 - 3 - 1961 : : 4 పేజీలు: 7 నయాపైసలు

101372

ఎగుమతి సరకుల నాణ్యత అభివృద్ధి

న్యూఢిల్లీ, మార్చి 26: భారతదేశంలో ఉత్పత్తి చేయబడే సరకుల నాణ్యతను అభివృద్ధిపరచి ప్రపంచ మార్కెట్‌లో పోటీని తట్టుకొనేలా చేయడానికి ప్రభుత్వం మరియు పారిశ్రామిక వేత్తలు కలసి ఆలోచింపవలసి ఉన్నదని కేంద్ర ఆహార మంత్రి శ్రీ ఎస్. కె. పాటిల్ అన్నారు. ఈ విధంగా చేయడంతో ప్రపంచంలో ఎక్కడా మార్కెటు లభించని వస్తువుల మనం ఉత్పత్తి చేసినవారమవుతామని హెచ్చరించారు శ్రీ పాటిల్. భారత వాణిజ్య పరిశ్రమల మండలుల ఫెడరేషన్ ఇచ్చిన విందు సందర్భంగా ప్రసంగిస్తూ శ్రీ పాటిల్ మన పంచదారను విదేశాలకు ఎగుమతి చేయడంలో ఎదుర్కొనవలసి వస్తున్న ఇబ్బందుల ప్రస్తావించారు.

ఉత్పత్తి మునకు
పెంటుజ్ మాల్
(బెల్లో నాలేకుండా)
1. శీఘ్రతను త్వరగా తగ్గించును.
2. వాడిన తర్వాత గుండెలో మంట పోటునుండదు.
3. క్రమంగా వాడినచో జబ్బు తిరిగిరాదు
ఆంధ్ర డిస్ట్రిబ్యూటర్లు:
దాదా & కంపెనీ (హైద్రాబాద్)
పోస్టు బాక్స్ నెం: 180
హైద్రాబాద్-1. (ఆం. ప్ర.)

పరిపాలనా సామర్థ్యాన్ని పెంపొందించుటకు స్టాఫ్‌కౌన్సిళ్లు

మూడో ప్రణాళికలో ఆంధ్రప్రదేశ్ ఇరిగేషను పథకాలు

అవరోధాల ఎదుర్కొనవలసివచ్చిన దృఢవైఖరి సవలంబిస్తామని మంత్రి శ్రీ అల్లూరి

హైద్రాబాద్, మార్చి 26

మూడవప్రణాళికాకాలంలో ఇరిగేషన్ కార్యక్రమాలను అమలుపర్చడంలో రాష్ట్రప్రభుత్వం "కాన్పి అవరోధాలను" ఎదుర్కొనవలసివచ్చినట్టు రాష్ట్ర వర్క్సుమంత్రి శ్రీఅల్లూరి సత్యనారాయణ రాజు శాసనసభలో అన్నారు.

ఇరిగేషన్ పథకాలు, బహుళార్థ ప్రయోజన ఇరిగేషన్ పథకాల పద్దులలో రు. 22,77,89,400 లు కిమాంచి ఖర్చు పనుర్చిస్తూ మంత్రి పథకంగా అన్నారు.

"1961 కృష్ణా, గోదావరి నదీ జలాల వినియోగపట్టాన్ని పూర్తిగా వినియోగించి తీరవలసిన రాష్ట్రాలు కోరుకున్నట్లు మీకందరికీ తెలిసిందే. కేంద్ర రాష్ట్రప్రభుత్వం పృష్ఠ పోషకత్వం వహించి నవలంబించిన విధానాలలో న్యాయసమ్మతమైన జాగ్రత్తగా నిర్ణయించుకోవలసిన భాగాన్ని ఆమోదించి ఆయన ఉత్సాహం ప్రజాశ్రేయస్సుకు ఎంతగానో తోడ్పడగలదని నేను నమ్ముతున్నాను.

ఎడమకాలువ నీటిసరఫరా పథకాలు 78 లక్షల టన్నుల ఆహారధాన్యాలు ఉత్పత్తి చేయడం సాధ్యమగుటకు, ఈ పథకానికి 650 కోట్ల ఖర్చు కాగలదనికూడా మంత్రి వివరించారు.

ఈ మధ్యకాలంలో ప్రజాశ్రేయస్సుకు అమలుజరిపిన పథకాలు మహారాష్ట్ర, గుజరాత్‌లు తమకు కావలసినవస్తువులను ఉత్పత్తి చేస్తున్నట్లే మనరాష్ట్రం దేనికి అవసరమైన ఆహారధాన్యాలను ఉత్పత్తి చేయగలదని నిరూపించాయి

శ్రీ అల్లూరి ఇంకా యిలా అన్నారు;

"అధికాహారోత్పత్తి సాధనకై వివిధ పథకాలను అమలుపర్చడానికి మనం అన్ని విధాల కృషి చేస్తున్నాం ఇరిగేషన్ కార్యక్రమాన్ని శీఘ్రగతిని అమలుపర్చడానికి మనకు లభిస్తున్న ఆర్థికసహాయం దృష్ట్యా ప్రజలనుండి ఋణాలను సేకరించాల్సుంటుంది."

ఇరిగేషన్ ప్రాజెక్టులనిమిత్తం తృతీయప్రణాళికలో 120 కోట్లు అవసరమని మేము సూచించగా 76.28 కోట్లు మాత్రమే కేటాయించారు. కనీసం చతుర్థప్రణాళికలో నైనా వరద నివారణ పథకాలను అమలుజరిపే బాధ్యతను కేంద్రం స్వీకరించగలదని ఆశిస్తున్నామని శ్రీ అల్లూరి తెలియజేశారు.

పోచంపాడుప్రాజెక్టు నిర్మాణాన్ని సత్వరమే ఆమోదించవలసిందని కేంద్ర జలవిద్యుత్ సహాయాన్ని ఒత్తిడి చేస్తున్నట్టు వెల్లడించారు.

నాగార్జునసాగర్ ప్రాజెక్టు పని తృప్తికరంగా పురోగమిస్తున్నదని, దీనిసాధ్యమైనంతత్వరగా పూర్తిచేయడానికి వీలుగా అవసరమైనధనాన్ని ఖర్చుపెడుతున్నామన్నారు.

తుంగభద్ర ఎగువకాలువ

తుంగభద్ర ఎగువకాలువ రెండవదశ నిర్మాణం వాగ్దానప్రణాళికలో ప్రారంభంకాగలదని ఈసందర్భంలో శ్రీ అల్లూరి వెల్లడించారు.

తృతీయప్రణాళికకాలంలో ఆంధ్రప్రాంతంలో 12 వరద నిరోధక పథకాలు అమలు పరచగలమని, దీని ఫలితంగా 5.21 లక్షల ఎకరాలకు నీటిపారుదల సౌకర్యాలు లభ్యమగాగలవని ఆయన వివరించారు.

విజయవాడలో నాటకశాల

స్థలం మంజూరైనట్లు వార్త

విజయవాడ, మార్చి 26

విజయవాడలో ఐందరు రోడ్డుమీద నున్న కృష్ణా జిల్లా పారిశ్రామిక వస్తు ప్రదర్శనశాల(మ్యూజియం) అవరణలో "నాటకశాల" నిర్మాణానికి గాను స్థలాన్ని నాగార్జున కళా సమితి వారికి అనుమతినిస్తూ జిల్లా పరిషత్తు ఉపసంఘంవారు తీర్మానించినట్లు తెలియుచున్నది. అయితే ఈ తీర్మానాన్ని జిల్లా పరిషత్తు సమావేశమై ఆమోదించాలి.

ఈ నాటక మందిర నిర్మాణానికి కృషి చేస్తున్న నాగార్జున కళా సమితి పాలకవర్గ సభ్యులు శాసనమండలి ఉపాధ్యక్షులు శ్రీ జి. ఎస్. రాజు, శ్రీ అక్కినేని నాగేశ్వరరావు, జిల్లా కలెక్టరు శ్రీ రాం. కె. వేపా ప్రభృతులు యీ ఉపసంఘ సమావేశానికి హాజరైనారు.

(వ్య. వి.)

నదీ జలాల 1951 ఒడంబడిక

సవరింపును అంగీకరించేదిలేదని శ్రీ అల్లూరి పునరుద్ఘాటన

హైద్రాబాదు, మార్చి 26

కృష్ణా, గోదావరి నదీ జలాల కేటాయింపు విషయంలో 1951 ఒడంబడికను సవరించుటకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒప్పుకోదని నిన్న శాసనసభలో పబ్లిక్ వర్క్సు మంత్రి శ్రీ అల్లూరి సత్యనారాయణరాజు పునరుద్ఘాటించారు

శ్రీ కె రామచంద్రారెడ్డి(కమ్యూ) నీటి పారుదల డిమాండ్లపై చర్చను ప్రారంభిస్తూ ఈమధ్య బొంబాయి నుండి వెలువడిన పత్రికా వార్తను ప్రస్తావించగా శ్రీ అల్లూరి కల్పించుకొని "గత శాసనసభా సమావేశంలో 1951 ఒడంబడికను సవరించడం గూడ దనిపక్షగ్రీవంగా ఆ తీర్మానించబడింది. ప్రభుత్వం తీర్మానానుసారమై వర్తిస్తుంది" అని అన్నారు.

తేది 18-3-1961 నుంగళ వారము సాయంకాలము 6 గంటలకు ఆంధ్రసారస్వత పరిషత్తు ఆవరణలో దేశోద్ధారక కాశీనాథుని నాగేశ్వరరాయ 29వవర్ధంతి ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ మల్లిపూడి పల్నాటిరాజుగారి అధ్యక్షతన జరుగును. దీనిలో ముఖ్యమంత్రి శ్రీ దామోదరం సంజీవయ్య, న్యాయమూర్తి శ్రీ మైసవోలు శేషాచలపతి, శ్రీ వేదాల రామానుజస్వామి, డాక్టర్ దివాకర్ల వేంకటావధాని, శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారలు ప్రసంగిస్తారు శ్రీ దాశరథి "పద్యాలు" చదువుతారు.

నల్గొండ, భువనగిరి, సూర్యాపేట మున్సిపల్ ఎన్నికలు

ఏప్రిల్ 26న పోలింగ్, ముమ్మరంగా ప్రచారం

హైద్రాబాదు, మార్చి 26

పురపాలక సంఘాల ఎన్నికల సందర్భంగా నల్గొండ, భువనగిరి, సూర్యాపేటలలో ప్రచారం ముమ్మరముగా సాగుతున్నది. ఏప్రిల్ 26న ఎన్నికలు జరుగుతాయి.

ఈ ఎన్నికలలో పార్టీ ప్రాతిపదికపై పోటీ చేయరాదని కాంగ్రెసు పార్టీ నిశ్చయించింది. ఐనప్పటికి కొందరు కాంగ్రెస్‌వారు తమ వ్యక్తిగత హోదాలలో యీ ఎన్నికలలో పోటీ చేయడానికి సంఘాలు ఏర్పాటు చేసుకున్నారు

సూర్యాపేటలో కమ్యూనిస్టు పార్టీ తన "మిత్రపక్షాలతో" కలసి "సిటిజన్స్ మునిసిపల్ ఫ్రంట్"ను ఏర్పాటు చేసింది.

సూర్యాపేట మునిసిపాలిటీలోని అన్ని (17) స్థానాలకు కమ్యూనిస్టు పార్టీ పోటీ చేస్తున్నది. ఈ సీట్లకు మొత్తం 69 నామినేషన్లు దాఖలు చేయబడ్డాయి. కాంగ్రెసు అభిమానులైన అభ్యర్థులు 16 సీట్లకు పోటీ చేస్తున్నారు.

తూర్పుపాకిస్తాన్‌లో మృతులసంఖ్య 256

మంచుతుఫాను ఫలితంగా

ఢాకా, మార్చి 26

ఢాకాజిల్లాకు చెందిన 29గ్రామాలలో అధికారులు జరిపిన సర్వేఫలితంగా ఆప్రాంతాలలో మరణించిన వారిసంఖ్య 118 అని తేలింది. దీనితో తూర్పుపాకిస్తాన్‌లో మంచుతుఫాను ఫలితంగామరణించినవారిసంఖ్య256కు పెరిగింది. గత వారాంతంలో మంచుతుఫాను ఫలితంగా దెబ్బతిన్న నాలుగు జిల్లాలలో ఢాకాజిల్లా, ఈజిల్లాలోని దోహార్, నవాబ్‌గంజ్, గొల్లాప్రాంతాలలోని ఆస్తినష్టం రు. 10 లక్షలని అధికారులు అంచనా వేశారు.

ఈ మంచుతుఫానువల్ల 15.0 కుటుంబాలకుపైగా దెబ్బతిన్నాయి 8వేలగృహాలు పాడైపోయాయి.

ఉత్తరప్రదేశ్‌లో రెండవఅణుశక్తికేంద్రం

ఏర్పాటయ్యే సూచన

న్యూఢిల్లీ, మార్చి 26

భారతదేశంలోని రెండవఅణుశక్తి కేంద్రం ఢిల్లీకి సమీపంగా "ఉత్తరప్రదేశ్‌లోని ఏదో ఒకప్రాంతంలో" ఏర్పాటుకాగలదని, ఇందువల్ల ఉత్తరప్రదేశ్, ఢిల్లీ, పంజాబు, రాజస్థాన్ రాష్ట్రాలన్నీ ఒకే "గ్రిడ్"గా పని చేయగలవని తెలుస్తున్నది.

అణుశక్తిపై ప్రధాని అధ్యక్షతను జరిగిన పార్లమెంట్ ఇష్టాగోష్ఠి సభ్యులకు సంఘంలో దీనికి సంబంధించిన చర్చలు జరిగినట్లు తెలుస్తున్నది.

అవసరమైనడబ్బు, ఇతరవనరులు లభ్యమైతే ఈఅణుశక్తి కేంద్రస్థాపనకై మూడవప్రణాళికలో తగినసన్నాహాలు ప్రారంభించ బడగలవని, వాస్తవ ప్రణాళికలో ఈకేంద్రం పూర్తికాగలదని శ్రీ నెహ్రూ ఈ సమావేశంలో వివరించినట్టు తెలుస్తున్నది.

న్యూయార్క్‌కు శ్రీకృష్ణ మీనన్ ఆగమనం

న్యూయార్క్, మార్చి 26

ఐక్యరాజ్య సమితిలో భారత ప్రతినిధివర్గ నాయకుడుగా వ్యవహరించేందుకు భారత రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నిన్న న్యూయార్క్ చేరారు. ఆయనకు భారత ప్రతినిధివర్గ సభ్యులు, భారత కాన్సుల్ జనరల్ శ్రీ రాయ్, సమితి ఉన్నత కార్యదర్శి డాగ్ హామర్షెల్డు కలిశారు. ఇది మామూలు అలవాటు సమావేశమే గాని ప్రత్యేకత ఏమీలేదని శ్రీ మీనన్ వ్యాఖ్యానించారు.

పైరుల భీమా పథకం: త్వరలోనే నిర్ణయం

రాష్ట్ర వ్యవసాయ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి వెల్లడి

హైద్రాబాదు, మార్చి 26

రాష్ట్రంలోని పైరులను భీమాచేసే విషయమై ప్రభుత్వం త్వరలోనే ఒక నిర్ణయం తీసుకుంటుందని వ్యవసాయ మంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి నిన్న ప్రశ్నోత్తరాల సమయంలో శాసనసభలో వెల్లడించారు

ఈ విషయమై ఒక నిర్ణయానికి రావడానికి ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య మార్చి 30 న నిపుణుల సమావేశాన్ని ఏర్పాటుచేస్తున్నారని కూడా ఆయన వివరించారు.

ప్రయోగాత్మక చర్యగా ఈ పైరుల భీమా పథకాన్ని నల్గొండ జిల్లాలలోని కొన్ని నిర్ణీత ప్రాంతాలలో ప్రవేశపెట్టాలని నిపుణులు సూచించారు. పై సమావేశంలో ఈ సిఫార్సు కూడా చర్చకు రాగలదని ఒక అనుబంధ ప్రశ్నకు సమాధానముగా మంత్రి తెలియజేశారు

అనంతపూర్ జిల్లాలోని ఉరవకొండ నీటి సరఫరా పథకాన్ని ధనాభావం దృష్ట్యా మూడవ ప్రణాళికలో చేర్చలేదని ముఖ్యమంత్రి ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

నాగార్జునసాగర్‌గుండా నెల్లూరు, కాజీపేట రైల్వే మార్గ నిర్మాణాన్ని తృతీయ ప్రణాళికలో చేర్చాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరిందా అని శ్రీ కాళీరెడ్డి అడిగిన ప్రశ్నకు "లేదు" అని పబ్లిక్ వర్క్సు మంత్రి సమాధానమిచ్చారు.

బంజరు భూములను సాగులోనికి తెచ్చే విషయమై తెలంగాణారైతులు చేసుకున్న విజ్ఞాపనను పరిశీలన చేయడానికై ఒక విచారణ సంఘం ఏర్పాటుచేయబడిందని శ్రీ అల్లూరి మరో ప్రశ్నకు సమాధానమిచ్చారు.

గత సంవత్సరం ఆగస్టులో నాగార్జునసాగర్ నుండి పుల్లారెడ్డిగూడెం వెడుతున్న లారీ బోల్తాపడి 10మందికి గాయాలు తగిలాయని అందులో 4 గురు మరణించారని, వీరికి నష్టపరిహారం చెల్లించే విషయం పరిశీలనలో ఉన్నదని వ్యవసాయమంత్రి శ్రీ నూకల రామచంద్రారెడ్డి తెలియజేశారు.

కడపజిల్లా సిద్ధవటం బి. డి. ఓ స్థాయీసంఘ అనుమతి లేకుండా చెయ్యి గూపాయలను యితరులకు వ్యక్తులకు అప్పుగా పంచాడని ప్రణాళికల మంత్రి వెల్లడించారు.

ప్రభుత్వం వ్యవసాయాభివృద్ధిపై పైలట్ పథకంక్రింద నల్గొండ జిల్లాకు చెందిన హుజూర్‌నగర్ బ్లాకు ప్రాంతములోని 10 గ్రామాలు ఎన్నుకున్నదా అన్న ప్రశ్నకు "అవును" అని ఆయన సమాధానమిచ్చారు.

ఐదవఎటికీ ఈ పథకంక్రింద ఇప్పటివరకు ఏమీ ఖర్చుపెట్టలేదని, ఈ పథకాన్ని వెంటనే అమలుపర్చడం వలను పడదని తెలంగాణా సెంట్రల్ బ్యాంకు నిశ్చయించడమే ఇందుకు కారణమని మంత్రి వివరించారు

అవసరమైన నిధులు లభ్యమైపిమ్మట మాత్రమే తామీపథకానికి ఆర్థిక సహాయం చేయగలమని ఆ బ్యాంకు అధికారులు తెలియజేశారు. కనీసం సెంట్రల్ బ్యాంకులు సరిగా పని చేసే ప్రాంతాలలోనైనా ఈ పథకాన్ని అమలుపరచుమని ప్రభుత్వము రిజిస్ట్రారును కోరిందనికూడా ప్రణాళికల మంత్రి తెలియజేశారు

రైతులకు అప్పులు, మంచి విత్తనాలు, ఎరువులు, తదితర వ్యవసాయ పరికరాలను సరఫరా చెయ్యడం యీ పథకం లక్ష్యం.

1959-60 సంవత్సరంలో దొరపొగాకు ఖమ్మం జిల్లా (భద్రాచలం తాలూకా) లో 9884 ఎకరాల్లోను, వరంగల్లు జిల్లాలో 1215ఎకరాల్లోను, పశ్చిమ గోదావరిలోని పోలవరము తాలూకాలో 1777 ఎకరాలలోను పండించారని వ్యవసాయ మంత్రి ఒక ప్రశ్నకు సమాధానమిచ్చారు.

మెదక్ జిల్లాలోని పటంచెర్వులో ఒక పారిశ్రామిక వాడను ఏర్పాటు చెయ్యాలని ప్రభుత్వం ప్రతిపాదించిందనీ, దీన్ని ప్రభుత్వ సహాయంతో ప్రైవేటు రంగం చేపట్టుతుందని లఘు పరిశ్రమల మంత్రి ఒక ప్రశ్నకు సమాధానముగా చెప్పారు.

రాష్ట్ర ప్రభుత్వపు వృథా ఖర్చులు

జనసంఘ అధ్యక్షుని విమర్శ

హైద్రాబాద్, మార్చి 26

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అనవసర వ్యయాన్ని చేస్తున్నదని అఖిల భారత జనసంఘ అధ్యక్షులు శ్రీ ఎ రామారావు నేడు ప్రతాపగిర్జీకోటలో జనసంఘ కార్యకర్తల సమావేశంలో ప్రసంగిస్తూ విమర్శించారు. శాసన సభ్యుల సౌకర్యానికై రు. 210 చొప్పున డన్‌లాప్ దిండ్లు కొనబడినవని వీరి ఖరీదు రు. 80 వేలని ఇదే విధంగా కర్నూలు- కడప కాలువ కట్టిన కొన్నాళ్లకే మరమ్మతుచేయుచవలసివచ్చిందని శ్రీ రామారావు కొన్ని ఉదాహరణలు ఇచ్చారు.

ప్రభుత్వ ఆర్థిక విధానాలు దేశాన్ని ఋణగ్రస్థంచేసి దివాలా తీయిస్తున్నాయన్నారు. ప్రభుత్వం గృహవసతి ఆహార నిరుద్యోగ సమస్యలు పరిష్కరింపలేకపోయిందని వీరు విమర్శించారు. వచ్చే ఎన్నికలలో జనసంఘం ఢిల్లీ - పంజాబ్, యు. పి, హిమాచల్ ప్రదేశ్, మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలో ప్రధాన ప్రతిపక్షంగా పైకిరాగలదన్నారు

సాహిత్య అకాడమీ బహుమతుల సంపుటం

భాషాభివృద్ధికి నిర్మాణాత్మక కృషి చేయుమని ప్రధాని శ్రీ నెహ్రూ సలహా

న్యూఢిల్లీ, మార్చి 26

నేటి సాయంత్రం ఇక్కడ విజ్ఞాన భవనంలో 9 మంది ప్రఖ్యాత రచయితలకు ప్రధాని శ్రీ నెహ్రూ సాహిత్య అకాడమీ 1960 బహుమతుల పంచిపెట్టారు. ప్రధాని నెహ్రూ యీ రచయితల అభినందిస్తూ దేశీయ భాషల అభివృద్ధికై నిర్మాణాత్మకమైన కృషిని చేయవలసినదిగా సలహా ఇచ్చారు దేశంలోని అన్ని భాషల సన్నిహితపరచడాన్ని సాహిత్య అకాడమీ కాంక్షిస్తున్నదని, అందుకై ఒక భాష నుండి మరో భాషలోనికి ఉత్తమ గ్రంథాల అనువదించే కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు వీరు తొమ్మిది మంది బహుమతి గ్రహీతలు వీరు:

వేణుధర్ శర్మ (అస్సాం), ఆర్. కె. నారాయణ (ఇంగ్లీషు), రసిక్‌లాల్ పరీఖ్ (గుజరాతి), సుమిత్రానందన్ పంత్ (హిందీ), వి. కె. గోకాక్ (కన్నడ), పి.సి. కుట్టికృష్ణన్ (మలయాళం), వి. ఎస్. ఖండేకర్ (మహారాష్ట్రి), పోణంగి శ్రీరామ అప్పారావు (తెలుగు), ఆర్. ఎస్. పారిఖ్ గోరఖ్ పూరి (ఉర్దూ).

ప్రభుత్వోద్యోగులకాండక్ట్ రూల్సు సవరించబడగలవని హామీ

మంత్రివర్గ విస్తరణ సమస్య

నగరానికి కృష్ణప్ప రాక

హైద్రాబాదు, మార్చి 26

రాష్ట్ర మంత్రివర్గ విస్తరణ ఈనెలాఖరులోగా పూర్తికాగలదని భావింపబడుచున్నది. ఈ సందర్భంలోతోడ్పడుటకు కేంద్ర వ్యవసాయ ఉపమంత్రి ఎం. వి. కృష్ణప్ప కాంగ్రెస్ అధ్యక్షుని పనుపున నేడు ఇక్కడికి వచ్చారు.

మార్చి 29 వరకు శ్రీ కృష్ణప్ప ఇక్కడఉండి రాష్ట్ర కాంగ్రెస్‌లోని ఉభయ వర్గాలతో సంప్రదించి మంత్రి వర్గ విస్తరణకు తుదిరూపుయిచ్చివెళ్ళగలరు.

గోవా తదితర పోర్చుగీస్ లంకలు

విముక్తం చేయబడాలని భారత ప్రభుత్వానికి అభ్యర్థన

న్యూఢిల్లీ, మార్చి 26

విదేశీ వలసత్వానికి చిహ్నంగా మన దేశంలో ఇంకా మిగిలిఉన్న పోర్చుగీస్ లంకల ఈ సంవత్సరాంతంలోగా విముక్తం చేయడానికి భారత ప్రభుత్వం అవసర చర్యలు తీసుకోవాలని ఇక్కడ రెండు రోజులపాటు జరిగిన జాతీయ ఉద్యమ కమిటి కోరినది.

గూడ్సుబండి ప్రమాదం

జైపూర్, మార్చి 26

సోజత్ రోడ్డునుండి ఆబు రోడ్‌కు బయలుదేరిన గూడ్సు బండి 18 వాగెన్లు సోమేశ్వర్, జవాలీల మధ్య పట్టాలు తప్పిపోయినవి. ఈ ప్రమాదములో ఏ ఒక్కరూ గాయపడలేదు.

బాల భవన్‌కు ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, మార్చి 26

పిల్లల విహార కేంద్రం బాలభవన్ నూతన భవనానికి ఉప రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్ ప్రారంభోత్సవము చేశారు నేడు.

రాష్ట్ర ఎన్. జి. ఓ ల సంఘవార్షిక సభలకు ముఖ్యమంత్రి ప్రారంభోత్సవం

హైద్రాబాద్, మార్చి 26

ప్రభుత్వోద్యోగుల సమస్యల పరిష్కారానికై విట్లీ కౌన్సిళ్ళ నమూనాలో స్టాఫ్ కౌన్సిళ్లు ఏర్పరచబడగలవని ఆంధ్రప్రదేశ్ నాన్‌గజిటెడ్ ఆఫీసర్ల సంఘ వార్షిక సభలకు ప్రారంభోత్సవం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య తెలిపారు.

ప్రభుత్వోద్యోగుల ప్రవర్తనా నిబంధనలుగూడా సవరించబడగలవని మారిన ప్రస్తుత వ్యవస్థకు ఇవి అనుగుణంగాలేవని ముఖ్యమంత్రి సూచించారు. ప్రభుత్వ కార్యాలయాలలో మందకొడితత్వ నిర్మూలనకు పరిపాలనా సమర్థతకు ఎన్.జి.ఓ.లు తోడ్పడాలని కోరారు.

రాష్ట్ర ఎన్. జి. ఓ. ల సంఘ వార్షిక సభలకు దాదాపు ఐదు వందల మంది ప్రతినిధులు హాజరయినారు. ఈ సంఘం 64 వేల ఎన్. జి. ఓ. లకు ప్రాతినిధ్యం వహిస్తున్నది. ఎన్. జి. ఓ. ల సంఘ అధ్యక్షులు శ్రీ ఎ. శ్రీరాములు సభకు అధ్యక్షత వహించారు. దేశాభివృద్ధి కార్యక్రమముల నిర్వహణలో ప్రభుత్వోద్యోగుల పాత్ర ప్రధానమైనదని, త్యాగ భావముతో వీరు కృషి చేయాలని, తక్కువ వేతనాలు పొందే ఉద్యోగుల ఇబ్బందుల ప్రభుత్వం ఎరుగునని,తనకుగల సాధన సంపత్తినుసరించి ప్రభుత్వము వీరి కోర్కెల తీర్చగలదని ముఖ్యమంత్రి శ్రీ సంజీవయ్య సూచించారు. ప్రభుత్వోద్యోగి యొక్క కనీస వేతనం వంద రూపాయలకు తక్కువ కాకుండా ఉండాలని తాము వ్యక్తిగతముగా వాంఛిస్తున్నామన్నారు. ప్రభుత్వ శాఖల సమర్థతను పెంచి ఆదర్శాన్ని సృష్టించవలసినదిగా కోరారు. ప్రభుత్వోద్యోగుల కోర్కెల ప్రస్తావిస్తూ ఇంటి అద్దె అలవెన్సు మంజూరీ వేతనంలో కొంత భాగం కరువు భత్యాన్ని కలుపడానికై పే కమిటీ సిఫారసులలో తగు మార్పులు చేయబడగలవని ముఖ్యమంత్రి సూచించారు. ఈ కోర్కెలను అన్నింటిని తీర్చడం ఆర్థికంగా భారమైన విషయం కావున ప్రభుత్వ ఆదాయం పెరుగుదలపై ఆధారపడి ఉండగలదని ప్రస్తుత ప్రభుత్వాదాయం రు 85 కోట్లు ఇది 90 కోట్లకు పెరుగాలని అన్నారు.

సరోజినీదేవి హాలులో జరుగుతున్న ఈ సభలను ప్రారంభించవలసినదిగా ఎన్. జి. ఓ. ల సంఘ అసోసియేట్ అధ్యక్షులు శ్రీ వి. రాజారావు ముఖ్యమంత్రిని కోరారు. శ్రీ రాజారావు ముఖ్యమంత్రికి అందచేసిన స్వాగత పత్రంలో పేర్కొనిన వివిధాంశాలను తాము పరిశీలించగలమని ముఖ్యమంత్రి తెలిపారు పరిపాలనా వ్యవస్థకు ఎన్. జి. ఓ. లే ప్రధాన బలమని అన్నారు.

సంఘాధ్యక్షులు శ్రీ రాములు తమ ప్రసంగంలో ప్రభుత్వోద్యోగుల అన్ని డిమాండ్లు అంగీకరింపబడినా అయ్యే ఖర్చు రు.6-న్నర కోట్లకు మించదని అన్నారు. పరిపాలనా సామర్థ్యం పెరుగడానికి ప్రభుత్వోద్యోగులు సాయపడుతూ కృషిచేయగలరని వివరించారు. పరిపాలనా సంస్కరణల కమిటి తన సూచనలలో రెడ్ టేపిజం నిర్మూలనకు తగు సూచనల చేయలేదని తెలుపుతూ ప్రభుత్వ యంత్రాంగ నిర్వహణలో ఎన్. జి. ఓ. ల విశ్వాసాన్ని చూరగొనాలని అన్నారు వీరు.

సంఘపు వివిధ శాఖల- తరపున ముఖ్యమంత్రికి శాలువ పూలమాలు వేయబడినవి. ఉపరాష్ట్రపతి యు. పి. కేరళ గవర్నర్‌లు మంత్రులు ఇతరులు పంపిన సందేశాలు చదివి వినిపించబడినవి.

కాలేల్కర్ సంఘ సిఫార్సులను వెంటనే అమలు పర్చాలి!

అఖిల భారత వెనుకబడ్డతరగతుల కార్యవర్గ అభ్యర్థన

హైద్రాబాద్, మార్చి 26

అఖిల భారత వెనుకబడ్డ తరగతుల సంస్థ కార్యవర్గ సమావేశం సంస్థ అధ్యక్షులు, కేంద్ర వ్యవసాయమంత్రి అయిన డా॥ పంజాబ్‌రావ్ దేశ్‌ముఖ్ అధ్యక్షతన యీమధ్య జరగడం జరిగింది. సమావేశంలో కేంద్ర హోం మంత్రి శ్రీ పండిత గోవిందవల్లభ పంత్, ప్రముఖ పత్రికా రచయిత శ్రీ కోటంరాజు రామారావు మొదలగు పలువురు పాల్గొంటారని తెలుపుతూ పాసుబుక్కు ప్రచురించబడింది. హరిజనులుకాక మిగిలిన వెనుకబడ్డ తరగతులవారికి ప్రత్యేకంగా ఒక కమీషనర్‌ను నియమించటంగాని లేక వీరి వ్యవహారాల నిర్వహణ బాధ్యతను నిమ్నజాతులు, తెగలకుచెందిన కమీషనర్‌కు సంక్రమింపజేయవలసిందని కేంద్ర ప్రభుత్వాన్ని కార్యవర్గసభ్యులు అభ్యర్థిస్తూ తీర్మానం చేశారు.

కాలేల్కర్ కమీషన్ చేసిన సిఫార్సులను వెంటనే అమలులోకి తెస్తూ, వెనుకబడ్డ తరగతుల వారికి చెందిన హాస్టళ్లలో వుండే ఒక్కొక్క పిల్లవానికి నెలకు రూ. 60లు చొప్పున సంవత్సరంలో 10 మాసములు వరకు వెనుకటి పాతపద్ధతి ప్రకారం గాంట్లు మంజూరు చేయవలసిందని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ సభ్యులు మరో తీర్మానం చేశారు.

హైద్రాబాద్-వరంగల్ల మధ్య ఎక్స్‌ప్రెస్ బస్సు సర్వీసు

హైద్రాబాద్, మార్చి 26

ప్రయాణీకులసౌకర్యార్థం హైద్రాబాద్-వరంగల్లమధ్య ఎక్స్‌ప్రెస్ బస్ సర్వీసు ఆర్.టి.సి. వారు ప్రారంభించారు. ఇది హైద్రాబాద్‌లో ఉదయం ఆరు గంటలకు బయలుదేరి వరంగల్ కు 10.50 నిముషాలకు చేరుకుంటుంది. వరంగల్‌లో సాయంత్రం 4-30 నిముషాలకు బయలుదేరి హైద్రాబాద్‌కు 8-50 నిముషాలకు వస్తుంది. వరంగల్‌కు వెళ్ళేప్పుడు వరంగల్ నుండి తిరిగి వచ్చేప్పుడు ఈ బస్సు జనగామలో 10 నిముషాలుఆగుతుంది. ఈ బస్సు ఆగేస్థలాలు హన్మకొండ, జాఫర్‌పేట, ఘనపురం, జనగామ, భోనగిరి.

సిద్దిపేట, సంగారెడ్డిలమధ్య డైరెక్టు బస్సు

ఏప్రిల్ మొదటి తేదీనుండి ఆర్. టి. సి. వారు మెదక్ మీదుగా సిద్దిపేట సంగారెడ్డిలమధ్య డైరెక్టు బస్సు ప్రవేశపెడ్తారు. సిద్దిపేటలో ఈ బస్సు ఉదయం 6-30 కి బయలుదేరి సంగారెడ్డికి 10-25 నిముషాలకు చేరుతుంది. మెదక్‌లో బస్సు 10 నిముషాలు ఆగుతుంది. సంగారెడ్డిలోనుండి ఈ బస్సు తిరుగు ప్రయాణంలో 12 గంటలకు బయలుదేరి సిద్దిపేటకు 9 గంటల 5 నిముషాలకు చేరుతుంది.

హైక్లాస్ ఉలెన్ సూటింగ్
ఇంగ్లీష్, జర్మన్, ఇటాలియన్,
ఇండియా ప్రఖ్యాత ఉలన్ మిల్స్ నుండి తెప్పించబడినవి
వివాహపు సూట్- షేర్వానీల కొరకు
ఆర్. పెంటోజి
పత్తర్‌గట్టి (ఫోన్: 4789) హైద్రాబాద్.
(A. A.)

FOR
FIRST CLASS DRY CLEANING
Remember
Fashions
ELECTRIC
DRY-CLEANERS

దక్షిణ ఆహార మండలంలో ధరల కంట్రోలు రద్దు

న్యూఢిల్లీ, మార్చి 26

ఆంధ్రప్రదేశ్‌లో ధరల కంట్రోలు ఉత్తరువు ఉపసంహరింప బడడంతో ఆంధ్రప్రదేశ్, మద్రాసు, మైసూరు, కేరళ రాష్ట్రాలలో ఏర్పాటైన దక్షిణ మండలం మొత్తం అంతటా బియ్యం లేక వరిధాన్యంపై ధరల కంట్రోలు ఉండదు.

కృష్ణా, పశ్చిమ గోదావరి, తూర్పు గోదావరి, గుంటూరు, వరంగల్, నిజామాబాద్, చిత్తూరు, శ్రీకాకుళం, నెల్లూరు జిల్లాలలో అమలులో వున్న 1960వ సంవత్సరపు బియ్యం-ధాన్యం (ఆంధ్రప్రదేశ్) ధరలకంట్రోలుఉత్తరువును భారత ప్రభుత్వంవారు 1961 మార్చి31 వ తేదీనుండి రద్దుచేశారు.

మద్రాసు, మైసూరు, కేరళ రాష్ట్రాలలో ధరల కంట్రోలు ఉత్తరువులను 1959వ సంవత్సరాంతంనాటికే ఉపసంహరించడం జరిగింది.

ఆంధ్ర ప్రదేశ్ లో ముద్రణ పరిశ్రమ

శ్రీ స్వర్ణ వేమయ్య
(ఆంధ్ర ప్రదేశ్ శాసన సభ్యులు)

మన దేశంలోని యితర రాష్ట్రాలకు పోల్చుకుంటే మన రాష్ట్రమైన ఆంధ్రావిదేశ్ పారిశ్రామికంగా వెనుకబడి ఉందనడంలో పలాంటి అతిశయోక్తి లేదు. ప్రభుత్వరంగములోగానీ ప్రయివేటు రంగములోగానీ చెప్పుకోతగినట్లుగా మన రాష్ట్రములో పరిశ్రమలు లేవు. రాష్ట్రాన్ని పారిశ్రామికవంతము చేసి, ఉత్పత్తిని పెంపు జేసి రాష్ట్రంలో సంపదను స్థిరముగా యెక్కువజేయుటకు కృషి చేయవలసిన అగత్యం ప్రస్తుతం అవసరము. రోజురోజుకు అపరిమితంగా పెరిగిపోతున్న నిరుద్యోగుల సంఖ్యను చాలవరకు అరికట్టుటకు సర్వవిధాలా కృషి చేయాల్సి ఉంటుంది.

ఉదాహరణకు మన రాష్ట్రములోని ముద్రణ పరిశ్రమను తీసికొందాము. ఈ రోజు యీ పరిశ్రమ మన రాష్ట్రములో ఎంతదీనావస్థలో ఉన్నదీ అందరికీ తెలిసినదే. సాంకేతికంగా యీ ముద్రణ రంగంలో మద్రాసు, బొంబాయి, కలకత్తాలు కొంతవరకు పరిపక్వదశయిని అందుకో గలిగాయి. కాని మన రాష్ట్రం యీ ముద్రణ రంగంలో వెనుకడుగు వేస్తున్నదిగానీ ముందడుగు వేయడం లేదు. ఈలోపానికి కారణం చాలావరకు ప్రభుత్వము యీ పరిశ్రమ మీద శ్రద్ధాపత్తులను దృష్టిమరించకపోవడమే. ఈ పరిశ్రమపై ప్రభుత్వానికి ఉదాసీనత ఎక్కువగా ఉంది. ప్రభుత్వము కాస్త శ్రద్ధవహించి ఉండినచో యీపాటికి మన రాష్ట్రం కూడా యితర రాష్ట్రాలతో సరిపోగేది.

ప్రింటింగు స్కూలు

యితర రాష్ట్రాలలో ముద్రణ పరిశ్రమ గానించిన అభివృద్ధిని మన రాష్ట్రము కూడ పొందాలంటే యితర రాష్ట్రాలలో లాగ మన రాష్ట్రానికి కూడా ప్రింటింగుస్కూలు అత్యవసరం. ఈ స్కూలు స్థాపనపై ధారాపు రెండు సంవత్సరాలుగా నేను ప్రయత్నము చేయుచున్నప్పటికీ ప్రభుత్వం ఈ విషయమై కొంత ఫలితం యుండడము లేదు. ఈ స్కూలు వలన అనేక లాభములు గలవు. ఈరంగంలో కృషి చేయువారు ఉన్నత ప్రమాణాలందుకుచేందుకు యీ స్కూలు దోహదకారి కాగలదు. ఇదిగాక ప్రస్తుతం ప్రభుత్వ సాంకేతిక పరీక్షలలో ముద్రణ విభాగానికి వెళ్ళే అభ్యర్థులకు తగిన సదుపాయములు లేవు. పుస్తకములు, సిలబస్, ప్రాక్టికల్స్ మున్నగువవంతా వారికి అందుబాటులో లేనేలేవు. ఈ స్కూలు స్థాపించినచో ఈ పరీక్షలకు వెళ్ళు అభ్యర్థులకు చాల ఉపయోగకరముండును. ప్రభుత్వంయిప్పటికయినా అనగా యీ జూన్ నెలలో ఈప్రింటింగు స్కూలును స్థాపిస్తారని ఆశిద్దాం.

ఇక ఈ ముద్రణ పరిశ్రమ ప్రభుత్వ రంగంలో పలాంటి పతనావస్థలో ఉన్నదీ పరిశీలిద్దాము. ఇందుకు ఉదాహరణముగా ప్రభుత్వముద్రణాలయములనే తీసికొందాము.

మన రాష్ట్రంలో ప్రభుత్వ ముద్రణాలయములు మిక్కిలి అసంతృప్తికరంగా పనిచేయుచున్నవనే విషయం నిర్వివాదాంశం. ఈ విషయాన్ని ప్రభుత్వ దృష్టికి అనేకసార్లు శాసన సభలో తెచ్చినప్పటికీ సంతృప్తికరమయిన మార్పులు యింతవరకు ప్రభుత్వము చేయకుండా ఉండడం శోచనీయము. రాష్ట్రంలో మొత్తం పదుపైన్సులున్నవి. వీటిలో విలువయిన యంత్రాలు, కొన్నివందల కార్మికులు ఉన్నప్పటికీ సక్రమంగా ఉపయోగించుకొనే నాథుడు లేకున్నాడు. ఇంతటి వస్తుసంపత్తి, కార్మికశక్తిసంపద ఉండి గూడా అది చక్కగా ఉపయోగింపబడడములేదంటే, అందులకు బాధ్యులు ప్రెస్సు నిర్వాహకులే, వీరిలో ఐకమత్యము, సహకారం, సమష్టిబాధ్యత మచ్చునకయినా కనపడదు. వీరిలో వైషమ్యాలు యెక్కువ. వీటి ఫలితంగా కార్మికులు అనేక యిబ్బందులకు లోనుగావలసి వస్తున్నది. కనీస సౌకర్యాలకు కూడా నోచుకోలేని దుర్భర స్థితిలో నేడు ప్రభుత్వ ప్రెస్సు కార్మికులు ఉన్నారు. ప్రభుత్వాధినేతలు యిప్పటికయినా ఈ అవాంఛనీయ పరిస్థితులను గుర్తించి ప్రభుత్వ ప్రెస్సులలోని అవకతవకలను సరిచేసి కార్మికులకు కనీస సౌకర్యాలను కలుగజేయుదురని ఆశిస్తున్నాము. ప్రభుత్వ ప్రెస్సులను యింకా అభివృద్ధిచేయుటకు తీసుకోవలసిన చర్యలు కొన్నివున్నవి. కొన్నాళ్లలోనే ప్రెస్సులలోని యంత్రసామగ్రిని కార్మికులకు అప్పగించేయడం జరుగుచున్నదేగాని వాటిని హైదరాబాదుకు తరలించకుండా అభివృద్ధి చేయుటకు ఏలాటి ప్రయత్నము జరగలేదు. వీరు మిక్కిలి అభివృద్ధికి ఉత్పత్తికి అరికట్టి, కార్మికులలోని చురుకుదనమును, కార్యానుసక్తిని తగ్గించి, ప్రభుత్వానికి అపకీర్తి తెచ్చాలని మూలంగా ధనస్టం కలుగుచున్నది. ఇట్టి నిర్ణయాలను చేయు అధికారుల నిర్లక్ష్యానికి ఖరీని ప్రభుత్వం గర్తించక పోవడం శోచనీయం.

ప్రాంతీయ ముద్రణాలయాలు

మన ప్రజాస్వామ్యంలో వికేంద్రీకరణకు అతి ముఖ్యస్థాన మిచ్చామని మాటలలోనేగాని చేతలలో కనుపించుట లేదంటే అతిశయోక్తి కాదు. వికేంద్రీకరణ మూలముగా తక్కువ ఖర్చులతో తక్కువ కాలంలో పనులను నిపుణతతో చేయవచ్చుననే సిద్ధాంతాన్ని నమ్మి మనం నేడు అనుసరించవలసిన అవసరం యెంతయినాఉండగా ముద్రణ పరిశ్రమలో ఈసిద్ధాంతాన్ని ఎందుకు అనుసరించ కూడదు? ఇందు మూలముగా అనేక లాభములు గలవనే మాట నిర్వివాదాంశం. అందువలన ప్రభుత్వం యిప్పటికయినా ప్రాంతీయ ముద్రణాలయములను స్థాపించవలసిన అవసరం ఎంతయినా ఉంది. దీనిపై నేరొక సమగ్రమయిన పథకాన్ని ప్రభుత్వానికి సమర్పించడం కూడా జరిగింది. ఈ పథకం ప్రకారం మన రాష్ట్రంలో ముఖ్యమయిన ప్రదేశాలలో అరు ప్రెస్సులను స్థాపించవచ్చునని తెలియజేయబడియున్నది. ప్రభుత్వమునకు పై పథకమును నేను సమర్పించిన తర్వాత పై పథకము వలనే మైసూరు ప్రభుత్వమువారు వారి రాష్ట్రంలో యీ ప్రాంతీయ ముద్రణాలయాలను స్థాపించినారు. వారి పథకము ప్రకారము మైసూరు రాష్ట్రాన్ని నాలుగు కమిషనర్ల డివిజన్లుగా చేసి ఒక్కొక్క డివిజనుకు ఒక పరిపూర్ణమయిన ప్రెస్సును, ఒక స్టేషనరీ డిపోను స్థాపించుటకు నిర్ణయం చేయడమైనది. ఆ యా డివిజన్లకు సంబంధించిన నోటిఫికేషన్లు, ఫారములు వగయిరా ఆయాడివిజన్లలోని ప్రెస్సులలో ముద్రిస్తారట. ఇక బెంగుళూరులోని ప్రభుత్వ సెంట్రలు ప్రెస్‌లో మాత్రం రాష్ట్రమంతటికీ సంబంధించినట్టి వాటిని అనగా రాష్ట్ర గెజిటు వగయిరాలను మాత్రమే అచ్చు చేయిస్తారట. ఇక డివిజన్ ప్రెస్సులలో జిల్లా గెజిట్‌లను ముద్రిస్తారట. ప్రస్తుతము బెంగుళూరు, మైసూర్‌లలోని ప్రెస్సులలో ఆయా డివిజన్‌ల పనులు చేయబడుతవి. ఇదిగాక గుల్బర్గా, ధార్వార్‌లలో 15-20 లక్షల వ్యయంతో ప్రాంతీయ ముద్రణాలయములను వాటికి అనుబంధంగా కార్మికులకు గృహములను స్థాపించుటకు యేర్పాటులు చేయడమైనది.

ఈముద్రణ పరిశ్రమను అభివృద్ధి చేయుటకు కేంద్రప్రభుత్వము వారు కూడా యిప్పుడిప్పుడే ప్రత్యేకశ్రద్ధను తీసుకొంటున్నారు. సహకారపద్ధతిలో దేశం అంతటా ప్రెస్సులను స్థాపించడానికిగాను ఒక పథకమును కమ్యూనిటీ డెవలప్‌మెంటు మరియు కోఆపరేషను మంత్రిత్వశాఖ తయారు చేసి రాష్ట్రములకు అభిప్రాయార్థం పంపించారు. కాని యింతవరకు మన ప్రభుత్వము వారు యెలాంటి నిర్ణయాలను చేసి కేంద్రానికి మన రాష్ట్ర అభిప్రాయాలను అందజేయలేదు. మూడవ పంచవర్ష ప్రణాళిక కాలంలో ముద్రణాపనులు ఎక్కువగుచున్నందునను అదిగాక త్వరితముగా అభివృద్ధి యగుచున్నట్టి అణు రాష్ట్రాలకు తగినన్నిపుస్తకములు, వగయిరాలు అవసరంగనుక వాటిని సరఫరాచేయుటకు ముద్రణ పరిశ్రమను వ్యాప్తిచేయుటకు చాలా అవకాశం ఉంది. ఇటువంటి సహకార ముద్రణాలయముల స్థాపనకు గాను కేంద్రప్రభుత్వమువారు తమ పథకము క్రింద అభిప్రాయాలను పంపమని అన్ని రాష్ట్రాలవారిని అడిగియున్నారు. దీనినిబట్టి కేంద్రప్రభుత్వంవారు కూడ అనేక ముద్రణాలయాలను ప్రాంతీయ లేక జిల్లాల వారిగా స్థాపించుటకు అనుకూలముగానున్నారనితెలియుచున్నది అందువలన మన ప్రభుత్వానికి నేను సమర్పించిన పథకము అన్నివిధాలా మన రాష్ట్రములోని ప్రభుత్వ ముద్రణావసరములు తీర్చుటలో పలాటి సందేహంలేదు. కాబట్టి ప్రభుత్వము వారు నేను సమర్పించిన పథకమును వెంటనే ఆమోదించి త్వరలో అమల్లో పెట్టాలని మరవిచేయుచున్నాను.

ఇక ప్రయివేటురంగంలో పలాంటి పరిస్థితులు ఉన్నవో పరిశీలిద్దాము. ప్రయివేటు రంగంలో దాదాపు 10 వేల మందికి పైగా యీ పరిశ్రమలో పని చేయుచున్నారు. వారి వారికి కనీస జీతం, ఉద్యోగ భద్రత మరియు వారికి చట్టపూర్వకంగా కలుగజేయవలసిన సదుపాయములు మున్నగు వాటిని ప్రెస్సు యజమానులు యివ్వడానికి నిరాకరిస్తున్నారు. దీని మూలముగా ప్రెస్సు కార్మికులకు వెలలో దాదాపు సగముధరలు పని దొరకడం లేదు. వారు పూర్తిగా ప్రెస్సుయజమానుల దయాదాక్షిణ్యాలపై జీవితం గడుపవలసి యున్నది. వారి జీవిత పరిస్థితులు ఇంత అధ్వాన్నముగా ఉండగోరుచుట్టు మీద రోకటిపోటన్నట్లు పాఠ్యపుస్తకముల ప్రచురణను జాతీయము చేయడం ద్వారా వారిలో నిరుద్యోగసమస్య తీవ్రమై యింతవరకు ఆసమస్య పరిష్కారంకాకుండా వారిని వేధిస్తున్నది. ప్రభుత్వంవారు పాఠ్యగ్రంథములను జాతీయం చేయడము సమంజసమే. కాని జాతీయము చేసిన దానివలన ఉద్యోగం పోగొట్టుకొన్న కార్మికులకు ఉద్యోగవసతికల్పించక పోవడం శోచనీయం. ప్రభుత్వం పాఠ్యగ్రంథాలను అచ్చొత్తించుటకై ఒక ప్రత్యేక ముద్రణాలయమును స్థాపించింది. కాని జాతీయంచేసిన అనగా యతు ప్రయివేటు ప్రెస్సులు మూసిన కారణంగా కాని లేక ఉద్యోగుల సంఖ్యను తగ్గించిన దానివలనగాని నిరుద్యోగులైన పదకార్మికులకుముఖ్యముగా కోస్తాజిల్లాలలోని వారికి ప్రభుత్వము పాఠ్యగ్రంథముల ముద్రణకై ప్రత్యేకముగా స్థాపించిన ప్రెస్సులో ఉద్యోగ వసతిని కల్పించకపోవడము శోచనీయం. కాబట్టి ప్రాంతీయముద్రణాలయముల స్థాపనవలన ఈవిధంగా నిరుద్యోగులయిన వారికి చాలా ఉపయోగం ఉంటుంది. అక్కడ హైదరాబాద్‌లోనే అనేక లక్షల వ్యయంతో ఒక పెద్దప్రెస్సును కట్టడంకంటే ఆ డబ్బుతో ప్రాంతీయ ముద్రణాలయములను రాష్ట్రవ్యాప్తిగా స్థాపించవచ్చును. ఒక్కచేతోట వేయి మంది కార్మికులకు పైగా ఉంచడం వలన కనీస సౌకర్యాలను కూడా ప్రభుత్వం కార్మికులకు కలుగజేయలేక పోతున్నది. అదీగాక నగరములో ఉండడం వలన కార్మికులకు గృహవసతి ఒక పెద్ద సమస్యగా తయారయింది. ప్రభుత్వ మేమోప్రెస్సు కార్మికులకుగృహవసతిని ఇంతవరకు చూపలేదు. ఇందువలన కార్మికులు ఊరిలయిట నుండికి పేటలలో నివసించడంతో నేగాక దూరభారానికిగూడా గురియగుచున్నారు. ప్రైవేటు పారిశ్రామికవేత్తలు వారి వారి పరిశ్రమలలోని కార్మికులకు లేబరు కాలనీలను కట్టదలచినప్పుడు వాటి కయ్యేఖర్చులోనగంభాగం కేంద్రప్రభుత్వంసబ్సిడీగా భరించేపద్ధతి అమలులో ఉన్నది. ప్రభుత్వంవారు అదేవిధంగా కేంద్రం సహాయంతో ప్రెస్సు కార్మికులకు ఎందుకు గృహవసతి కల్పించరాదు? ప్రయివేటు పరిశ్రమదారులకు మార్గదర్శకంగా ఉండవలసిన ప్రభుత్వము అభివృద్ధిపథములలో వారికంటే చాలా వెనుకబడిఉండడం శోచనీయం. యిప్పటికయినా ప్రభుత్వం వారు కేంద్రం సహాయంతో ప్రెస్సు కార్మికులకు గృహ వసతిని కల్పిస్తారని ఆశిద్దాము. కాబట్టి ప్రాంతీయ ముద్రణాలయముల స్థాపన ద్వారా ఈ అవాంఛనీయమయిన పరిస్థితులను రూపుమాపవచ్చును. ప్రభుత్వ పనుల నన్నింటినీ ప్రభుత్వ ముద్రణాలయములే ముద్రించవచ్చును. ఈ విధంగా ఒక ప్రభుత్వ పనులనే గాక యితరములయిన వాటిని అనగా యూనివర్సిటీలు, మునిసిపాలిటీలు, జిల్లా పరిషత్తులు, జిల్లాకోర్టులు, హైకోర్టు, సుప్రీంకోర్టుకు సంబంధించినవి, స్కూళ్ళు, కాలేజీలు, యితర ప్రభుత్వ ఆఫీసులవి మున్నగువాటినంతా ప్రయివేటు ప్రెస్సులకివ్వకుండా ప్రాంతీయ ముద్రణాలయములకు ఇవ్వవచ్చును. ఇవి అన్నీ చేసి యింకా కాలం మిగిలితే ప్రయివేటు పనులను చేసి ప్రభుత్వమునకు ఆదాయమును కల్పించవచ్చును.

ప్రాంతీయ ముద్రణాలయముల స్థాపన శతవిధాల లాభదాయకమని పై వివరాలను బట్టి స్పష్టంగా తెలుస్తున్నది. మైసూరు ప్రభుత్వంవారు యిట్టి ముద్రణాలయములను స్థాపించి కూడా ఇదివరకే నిరూపించారు. కేంద్రప్రభుత్వము వారు కూడా ఈ పద్ధతికి సుముఖముగానే ఉన్నారట. కాబట్టి ఇప్పటికయినా ఏలాటి ఆలస్యం చేయకుండా ప్రభుత్వంవారు ప్రాంతీయ ముద్రణాలయములను స్థాపించి మన రాష్ట్రములో ముద్రణ పరిశ్రమకు యితర పరిశ్రమలకు తగినవిధమైన స్థాన మొసంగుదురు గాక!

ఆరోగ్యకరమైన ఆహారము, ఖరీదైన ఆహారం కాదు

: డా॥ ఆనడాలీ

ఒక గ్రామములో ఒక నర్సు ఉన్నది. ఒక రాజు ఒకతల్లి ఆనర్సుదగ్గరకు వెళ్ళి తనకష్టసుఖాలను చెప్పుకున్నది. ఆమెకు మూడేళ్ళకొడుకు ఉన్నాడు. కానీ మూడుసంవత్సరాల వయసుకు తగిన పెరుగుదలలేదు ఆపిల్లవాడిలో అంత వయస్సున్నట్టు కనుపించదు. పట్టెడన్నంతినలేడు. టీపికలేదు. పొద్దస్తమానం ఎండలోకూర్చుని వొళ్ళుగీక్కొంటూ దగ్గుతూంటాడు. "అన్నం తినడు. ఆకలిలేదు వానికి" అన్నది ఆతల్లి.

"టీపిక పట్టండి. ఇప్పటికంటే ఎక్కువసార్లు వండిపెడుతుండండి. ఒక్కొక్కసారి కొంచెం కొంచెంమాత్రమేసుమా! బలవంతపెట్టండి. మంచిమాటలు చెప్పి కథలవంటివిచెప్పి అన్నంతినాలని పిల్లవానికి అనిపించేట్టు చూడండి" అన్నది నర్సు.

"ఊరి బయటి చేలల్లోనూ అక్కడా మొలుస్తయ్ చూడండి-ఆకూరగాయలొక్కటే వాడికి ఇష్టమైనతిండి. అక్కడికి పోయి వాటినితోసుకుని వచ్చివాటినే తింటూంటాడు. అట్లాగేచెయ్యనివ్వమంటారా?"

"వాడికి అంత ఇష్టమైతే అవే తిననివ్వండి. వాటిలో పుష్టిఉన్నది. అయితే కేవలంఅదిమాత్రమే తినకుండాచూడండి. శరీరపోషణకు ఇంకా చాలా అవసరం"

తెరుపుచేసే అలవాట్లు:-చాలినంత తినకపోవడమేకాక సరయినదితినకపోవడంకూడా తప్పేనని తెలుసు నర్సుకు ఏమితినవలసినది తెలియకచాలామంది బబ్బు పడుతున్నారు. కొంతమందికి కొన్నిమాత్రమే తినడం అలవాటే. మూర్చుకుఇష్టపడరు. అందువల్లకూడా జబ్బుచేయవచ్చు. పుష్టిఅంతాపోయేట్టు వండుతారు. కొంతమంది ఆహారపదార్థాలను. ఇవన్నీ తెలిసిన నర్సు ఆతల్లికి ఇట్లుచెప్పింది.

"పిల్లవాడు ఎంత తిన్నాడూ అనే విషయం గురించి కలతపడవద్దు. నేను చెప్పబోయే ఈ ఆరురకాల ఆహారాలలో యేదోఒకటి పెడుతూఉండండి.

1. మాంసం, చేపలూ, గుడ్లు, చిక్కుడు గింజలవంటివీ.
2. పాలు, పాలతో తయారు చేసినవి.
3. ఆకు కూరలూ, పసుపు రంగు కూరగాయలు.
4. ఏ రకపువి అయిన్నాసరే పండ్లు,
5. బంగాళాదుంపలవంటి దుంపలు.
6. రొట్టె, పిండి, పప్పులూ.

మనుష్యులు చేసులతో పనిచేస్తారు. ఇండ్లు నిర్మిస్తారు. పరికరాలను తయారు చేస్తారు. వస్త్రాలు నేస్తారు. మరి వీటన్నిటికీ సరిఅయిన సరంజామాను ఉంచుకొనకపోతే సరిఅయినవి తయారు కావుకదా? ఈపనులన్నింటిమాదిరిగానే రక్తాన్ని, వెముకలనూ, చర్మమునూ నిర్మించుకోవలసి ఉంటుంది మానవ శరీరము.

"దేహమూ, అవయవాలూ, సరిగా పనిచెయ్యాలంటే సరిఅయిన పదార్థాలను తినాలి. సరిఅయిన ఆహారమయితే సరి. ఎప్పుడూ ఒకేరకము పదార్థాలను తినాలనేమీ లేదు. ప్రాటిన్సులు మొదటివి అంటే -మాంసం-చేపలవంటివి.

ఇవి చాలా ఖరీదయినవే అనుకోండి. అయితే ఈరకం పోషక పదార్థాలున్న ఇతర ఆహారపదార్థాలు కూడ కలవు. చిక్కుడు కాయలూ కొన్ని రకాల కూరగాయలు. శరీర నిర్మాణ పదార్థము ప్రొటీన్. ప్రొటీనులు లేని శరీరము. గడ్డితోకట్టిన ఇల్లుమాదిరిగా ఉంటుంది.

ఈ పోషక పదార్థాలుతినకుండలేదనే సంగతి చాలామందికి తెలియదు. తెలియక పోవచ్చు. విగ్రహంపుష్టిగాఉంటే ఉండవచ్చు. కాని బలము ఉండదు. త్వరగా జబ్బుచేస్తుంది ఈ రకం మనుషులకు.

ప్రొటీన్‌లు బాగా తక్కువయితే ఒక రకము జబ్బునస్తుంది. దానితో మరణించినా మరణించవచ్చు. ఆహారలోపము కారణంగా చస్తుపడే వారికి ఇది చాలా అవసరము. ఆరోగ్యవంతులకూ ప్రొటీన్‌లు అవసరమే. ఈ పోషక పదార్థం లేకపోతే శరీరము సక్రమముగా పెరగదు. అందుకనే ఎట్లయినా దీనిని సంపాదించి తినండ అవసరమవుతుంది" అన్నది నర్సు.

ప్రొటీన్‌లా- యేదో కొత్త పేరే చెప్పావు. అయినా నువ్వుతెప్పినరకం ఆహారాలను ఇంటిలో అందరికీ సమకూర్చడానికి యత్నిస్తాను. అన్నది ఆతల్లి.

శివాజీ జయంతినాడు ప్రత్యేక తపాలా బిళ్ళ

న్యూఢిల్లీ, మార్చి 28

శివాజీ స్మారకార్థం 1961 ఏప్రిల్ 17 వ తేదీన శివాజీ జయంతినాడు తంతి, తపాలా శాఖ ఒక ప్రత్యేక తపాలా బిళ్ళను జారీచేస్తుంది.

ఇది 15 నయాపైసల తపాలాబిళ్ళ. దానిపై శివాజీ బొమ్మ వుంటుంది.

పైలట్ పాల సరఫరా పథకం

హైదరాబాద్, మార్చి 26

పైలట్ పాలసరఫరా పథకంక్రింద రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిన లక్ష్యం నెరవేరిందని హైదరాబాదు పాలసరఫరా పారిశ్రామిక్కు ప్రత్యేకాధికారి ప్రకటించారు. పాలు అదనముగా సప్లయి చేయటం పరిమితం చేయవలసిన అవసరము వున్నందువల్ల కొత్తగా కార్డులు జారీచేయరాదని నిర్ణయించారు. వాడకం దార్లకు ఇదివరకే కేటాయించిన హెచ్చుకోటాలు సప్లయిచేయటం కూడా సాధ్యపడదు. ఐతే విస్తరణకు ప్రతిపాదనలు పరిశీలనలో ఉన్నాయి.

కొత్త కార్డులకోసంగానీ, కోటాలు పెంచటం కోసంగానీ కోరవద్దని ప్రజలకు విజ్ఞప్తి చేయటమవుతోంది అనుమతి పొందిన వాడకం దార్లకు నిత్యం పాలు సరఫరా కావాలంటే వారి సహకారం అవసరం.

ధిల్పన్ రైల్వేకలప డిపోలో అగ్నిప్రమాదం

2 కోట్ల రూపాయల ఆస్తినష్టం

జలంధర్, మార్చి 26

మార్చి 23 న సాయంకాలం ఇక్కడకు దాదాపు 20 మైళ్ళ దూరంలో నున్న ధిల్పన్ రైల్వేకలప డిపోలో అగ్ని ప్రమాదం సంభవించిన ఫలితంగా దాదాపు 2 కోట్ల రూపాయల ఆస్తినష్టమైనట్లు అంచనావేయబడింది.

దాదాపు 20అగ్ని నిర్వాపక దళాలు నిర్వరామంగా మంటలతో పోరాడి 24 ఉదయానికి పరిస్థితిని అదుపులో పెట్టగలిగాయి.

దీని ఫలితంగా జలంధర్, అమృతసర్‌ల మధ్య 23 న రాకపోకలు రద్దు చేయబడి తిరిగి 24 న మామూలుగా సాగాయి.

కాకినాడ వైద్యకళాశాలకు రు. 5 లక్షల గ్రాంటు

కాకినాడ, మార్చి 26

వైద్యవిద్యా సంస్థ ఆధ్వర్యంలో పనిచేస్తున్న కాకినాడ శ్రీ రంగరాయ స్మారక వైద్యకళాశాలకు భారత ప్రభుత్వం ఈ 5 లక్షల అడ్‌హాక్ గ్రాంటును మంజూరు చేసిందని ఆ సంస్థ రైరెక్టర్ డాక్టరు కృష్ణారావు మొన్న ఇచట వెల్లడించారు.

ఈ కళాశాలలో 5 సీట్లను భారత ప్రభుత్వానికి వదిలివెయ్యాలనే షరతుపై ఈ గ్రాంటు మంజూరు చేయబడింది. గత సంవత్సరం కూడా భారతప్రభుత్వం ఇటువంటి గ్రాంటునే మంజూరు చేసింది.

ఉద్యోగుల ప్రావిడెంటు ఫండు పథకం 196 -62 నుంచీ నూటికి 8 3/4 వంతులు వడ్డీ ఇవ్వాలని సిఫార్సు

న్యూఢిల్లీ, మార్చి 24

ఉద్యోగుల ప్రావిడెంటు ఫండు పథకం క్రింద చందాదారుల పేర చేరివున్న మొత్తాలపై 1961-62 సవత్సరానికి నూటికి 8 3/4 వంతులు వడ్డీఇవ్వాలని ఆ పథకం తాలూకు కేంద్ర ధర్మకర్తల సంస్థ భారత ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. ఉద్యోగుల ప్రావిడెంటు ఫండు సంస్థ యొక్క 1961-62 సంవత్సరపు బడ్జెటు అంచనాలను ఖరారు చేశారు. ఆపథకంఇప్పుడు 47 పరిశ్రమలు, సంస్థలకు వర్తింపచేయబడింది. 1960 డిసెంబరు ఆఖరుకు 28 2 లక్షల మంది కార్మికులకు ఆ పథకం ప్రయోజనాలు కలుగుతున్నాయి.

ప్రిగాటూల్స్ ఫ్యాక్టరీ విస్తరణ

పోలిష్ సంస్థతో ఒప్పందం

న్యూఢిల్లీ, మార్చి 26

తేలిక రకం, మధ్యరకం యంత్రపు పనిముట్లను తయారుచేసే ఒక కొత్త ఫ్యాక్టరీని హైదరాబాదులో నెలకొల్పే నిమిత్తం సహాయపడడానికి ప్రాగా యంత్రపు పనిముట్ల కార్పొరేషను పోలెండుకు చెందినయంత్రపుపనిముట్ల సంస్థ"సి ఇకటిపి"తో మొన్నఒక ఒప్పందంపై సంతకాలు చేశారు.

1960 మే లో సంతకాలు జరిగిన ఇండో పోలిష్ ఆర్థిక ఒప్పందం మేరకు నిర్వహించబడుతున్న తొలి ప్రాజెక్టు ఇది. దీనికి రు. 1 5 కోట్లు వ్యయం కాగలదు పోలిష్‌సంస్థ తరపున శ్రీ ఎస్. కామొరాలిస్కీ, ప్రాగా యంత్రపుపనిముట్ల కార్పొరేషన్ తరపున జనరల్ మానేజరు శ్రీ వి వెంకటరామన్ ఆఒప్పందంపై సంతకాలుచేశారు.

ప్రాగా యంత్రపు పని ముట్ల ఫ్యాక్టరీ సాలీనా 60 లక్షల రు. ల విలువగల యంత్రపు పనిముట్లను ఇతర పరికరాలను తయారుచేస్తున్నది ఈ కార్పొరేషను ఉత్పత్తిని పెంచడానికి నిర్ణయించి ఆనిర్ణయం మేరకు యీ ఒప్పందాన్ని చేసుకున్నది. విస్తరణ పర్యాట్లు పూర్తయిన తర్వాతసాలీనారు 2 కోట్ల విలువగల పనిముట్లు అదిఉత్పత్తి చేయగలదు.

శాసనసభ ప్రశ్నోత్తరాలు:

వైద్య విద్యకు విద్యార్థుల ఎన్నిక

హైద్రాబాద్, మార్చి 23

రాష్ట్రంలోని వివిధ వైద్య విద్యా సంస్థలలో విద్యార్థులకు ప్రవేశంకల్పించుటకు యేర్పాటుచేసిన ఎన్నికవిధానమును ఒకేవిధముగా వుండేట్లు చేయాలన్న ప్రతిపాదనను చురుకుగా ప్రభుత్వం పరిశీలిస్తున్నదని అది వచ్చే విద్యాసంవత్సరం ప్రారంభమయ్యే నాటికి కార్యరూపం దాల్చగలదని రాష్ట్రశాసనసభ ప్రశ్నోత్తరాలసమయంలోఆరోగ్యశాఖమంత్రిశ్రీ పి.వి.జి రాజు వెల్లడించారు. ఆంధ్రప్రాంతంలోని వైద్యకళాశాలలందు యీ వృత్తివిద్యలో శిక్షణపొందగోరు స్త్రీ అభ్యర్థులకు కేటాయించిన 20స్థానములను 80కి పెంచే ప్రతిపాదన ప్రభుత్వ పరిశీలనలో వున్నదని, వైద్యవిద్యా సంస్థలలో చేరగోరు అభ్యర్థులను ఎన్నికచేసే సంఘంలో, శాస్త్రపరిచయంలేనివారిని చేర్చుకొనేవిషయంలో తానే వ్యతిరేకతను తెలిపినట్లు ఆయన చెప్పారు.

పరీక్షలలో మార్కులుతెచ్చుకొని, యింటర్వ్యూలోనుమార్కులనుసంపాదించుకొన్న అభ్యర్థిని ఆంధ్రప్రాంతంలో అభ్యర్థులఎన్నికసంఘం ఎన్నిక చేయటం జరుగుచున్నది. ఇతర విద్యావ్యాసంగములలో పాల్గొనే అభ్యర్థులనుకూడ అక్కడ ఎన్నిక చేయడం వున్నదని ఆయనపేర్కొన్నారు తెలంగాణా ప్రాంతానికి చెందిన వైద్య విద్యాసంస్థలలో ప్రవేశం కల్పించేందుకు జరిగేఎన్నిక అభ్యర్థులు పరీక్షలలో తెచ్చుకొనే మార్కులపై ఆధారపడివున్నదని వైద్యశాఖామంత్రి మరోప్రశ్నకుజవాబుచెప్పారు రాష్ట్రంలోవున్న విశ్వవిద్యాలయాలు కొన్ని అనుబంధ కళాశాలలు విశ్వవిద్యాలయాల గ్రాంట్లసంఘం చేసిన సిఫార్సులలో పేర్కొన్న జీతాల స్కేళ్లను అమలుపరచటం జరిగిందని విద్యాశాఖమంత్రి శ్రీ ఎస్. బి. పి. పట్టాభిరామారావు ప్రవేశపెట్టారు.

కార్పొరేషన్ ఆదాయం తగ్గుటకు కండక్టర్ల అక్రమప్రవర్తన, ఇన స్పెక్టర్ల లోపాలు మరో కారణమని నివేదికలో పేర్కొనబడింది.

1960-61 లో కార్పొరేషన్ ఆధ్వర్యమున దాదాపు 1188 బస్సులు నడుపబడినవి. ప్రయివేటు బస్సు ఆపరేటర్లతో పోల్చిచూచినచో కార్పొరేషన్ కనీసం రు. ఒకకోటికి తక్కువ కాకుండా నికరాదాయం కలిగియుండవలసియుండెను. కాని 1960-61లో రు. 41 లక్షలు మాత్రమే నికరాదాయమున్నట్లు చూపెట్టబడింది.

నూతన బస్సులను 5, 6 సంవత్సరాల తర్వాత మార్చి వాటిస్థానే కొత్తబస్సులను ప్రవేశ పెట్టక పాతవాటినే తగు మరమ్మతులు చేయించి 15, 16 సంవత్సరాల వరకు వినియోగించుకోవాలను అభిప్రాయం కార్పొరేషన్ అధికారులకు వుంది. ఇందువల్ల పొదుపు కలుగుతుందని వారి నమ్మకమట.

420 పాత బస్సులను వీలైనంత త్వరలో మార్చివేయాలని కమిటీ అభిప్రాయపడింది. అందువల్ల ప్రతి సంవత్సరం రు.20 లక్షలైనా లాభము అధికమౌతుందని సూచించబడింది. వీటివల్ల నూతన బస్సులవలన కలుగు లాభము తగ్గిపోవుచున్నది.

మద్రాసు రాష్ట్రంలో కన్నా ఆంధ్రలో బస్సు ఛార్జీలు అధికంగా వున్నవని, మైలుఛార్జీ 5నుండి 4నయాపైసలకు తగ్గించాలని కొందరు సూచించిన విషయాన్ని పేర్కొంటూ అధిక నిర్వహణ ఖర్చులవలన అది సాధ్యంకాదని కమిటీ అభిప్రాయపడ్డది. అయితే ప్రయాణీకులకు అధిక సౌకర్యాలను కార్పొరేషన్ కలిగించాలని కమిటీ సలహాయిచ్చింది.

ఈకమిటీ రోడ్డు రవాణా కార్పొరేషన్‌ను సమర్థవంతం, లాభదాయకమైనర్యుటకు 48 సూచనలు చేసింది.

గుంటూరు జిల్లాలో బస్సు రూట్ల జాతీయీకరణ పూర్తి అయిన తర్వాత మిగత రూట్ల జాతీయీకరణను 1962-63 నరకు వాయిదా వేయాలని కూడ అనంతరామకృష్ణ కమిటీ చేసిన సూచనలలో వుంది.

కమిటీ సూచన ప్రకారం 61-62 లో గుంటూరు జిల్లా 62-63 లో నెల్లూరు, చిత్తూరుజిల్లాలు, 1963-64 లో కడప కర్నూలు జిల్లాలు, 64-65 లో అనంతపూర్, తూర్పు గోదావరి జిల్లాలు, 65-66లో విశాఖపట్టణం, శ్రీకాకుళం జిల్లాల రూట్లను జాతీయీకరణ చేయవలసి వుంటుంది.

తృతీయ ప్రణాళికలో కార్పొరేషన్ పథకాలకు తమ వాటాగా ప్రభుత్వం రు. 95 లక్షలు ప్రత్యేకించింది. హైదరాబాదు-వరంగల్‌ల మధ్య ఎక్స్‌ప్రెస్ సర్వీసు

హైదరాబాదు-వరంగల్‌ల మధ్య ప్రయాణం చేయువారి సౌకర్యార్థం రాష్ట్ర రోడ్డురవాణా సంస్థ ఒక ఎక్స్‌ప్రెస్ బస్ సర్వీసును యీ రెండు నగరాల మధ్య నడపటం ప్రార

వారఫలములు

శ్రీమదాచార్య రఘునాథ చక్రవర్తి

26-3-1961 ఆదివారము నుంచి 1-4-1961 శనివారము వరకు

గ్రహగతి: మేషములో శుక్రుడు - మిధునములో కుజుడు - సింహములో రాహువు-మకరములో శని, గురులు- కుంభములో బుధ, శేతువులు- మీనములో రవి- కర్కాటక, సింహ, కన్యలలో చంద్రుడును సంచరించెదరు.

మేషం:

అశ్విని, భరణి, కృత్తిక 1 పాదము.

ఈ వారము ఆనారోగ్యముతో ప్రారంభించి ధనప్రాప్తితో అంతమవుతుంది. లాభప్రదమైన కాలము. ఆరోగ్యము బాగుంటుంది. సుఖము ఎడతెగకుండా ఉంటుంది. సంతోషము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని వైరము, విడువని వ్యయము, హాని, ధనధాన్యము సంప్రాప్తమవుతవి. 31, 1 తేదీలు మంచివి. అశ్విని- రాజకీయ వ్యవహారాటంకము. 28 బంధుదర్శనము, అధిక వ్యయము. 29 ఇష్టమిత్రగోష్ఠి, కలసివచ్చిన పని చెడుట. భరణి-నూతన వ్యాపార ప్రయత్నము. 29 బంధుదర్శనము, పుణ్యకార్మాచరణ. ఇష్టమిత్రగోష్ఠి, వృధాశ్రమ. కృత్తిక-నష్టధనప్రాప్తి. 29 బంధుదర్శనము, సాధుజన సందర్శనము. 30 ఇష్టమిత్రగోష్ఠి, ఇతరులవల్ల శ్రమ.

వృషభం:

కృత్తిక 2, 3, 4 పాదములు, రోహిణి, మృగశిర 1, 2 పాదములు.

ఈ వారము లాభముతో ప్రారంభమై నష్టముతో అంతమవుతుంది. వ్యయప్రదమైన కాలము. శత్రువులు నశించిపోతారు. ఆరోగ్యము బాగుగా ఉంటుంది. సంతానయోగక్షేమములు మేలుగా ఉంటుంది. కాని కుటుంబపీడ, విడువని వ్యయము, కలహము సంప్రాప్తమవుతవి. 26, 27, 28 తేదీలు మంచివి. రోహిణి- యత్నీకృత కార్యసాధనము. 30 బంధుదర్శనము, స్త్రీకి సంబంధించిన వస్తులాభము. ఇష్టమిత్రగోష్ఠి, శరీర పీడ. మృగశిర-సంగీత సాహిత్య సరస సల్లాపములయందు ఆసక్తి. 28 ఇష్టమిత్రగోష్ఠి, అరణ్యవస్తుప్రాప్తి. 30 బంధుదర్శనము, దేవతాభక్తి. 31 ఇష్టమిత్రగోష్ఠి శ్రమయాత్రాగమము.

మిధునం:

మృగశిర 3, 4 పాదములు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదములు.

ఈవారము వ్యయముతో ప్రారంభమై ఆనారోగ్యముతో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము. సౌఖ్యము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కార్య జయము ఒనగూడుతుంది. కాని విఘ్నములు, ఖేదము, హాని, దుఃఖము, కలహము సంప్రాప్తమవుతవి. 29, 30 తేదీలు మంచివి. ఆర్ద్ర- మిత్రజన సల్లాపము. 26 బంధుదర్శనము. ధన నెక్కచ్చి. 27 ఇష్టమిత్రగోష్ఠి, కార్యాటంకము. 31బంధుదర్శనము, జ్యోతిషవిద్యావసంగము. పునర్వసు- వంచకులైన మిత్రులవల్ల మోసము. 27 బంధుదర్శనము, పుణ్యకర్మాచరణము. ఇష్టమిత్రగోష్ఠి, తొందర పనులు. 31 ఇష్టమిత్రగోష్ఠి, స్వేచ్ఛావిహారము.

కర్కాటకం:

పునర్వసు 4వ పాదము, పుష్యమి, ఆశ్లేష.

ఈవారము సుఖముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సంతోషప్రదమైన కాలము. ఆరోగ్యము మేలుగా ఉంటుంది. కాని కలహము, అవమానము, దరిద్రదశ, సంతాపము, హాని, దండుగలు సంప్రాప్తమవుతవి. 31, 1 తేదీలు మంచివి. పుష్యమి- కించిద్ధనలాభము. 27 బంధుదర్శనము, సుఖభోజనము. 28 ఇష్టమిత్రగోష్ఠి, కామచింత. 1 బంధుదర్శనము, ధనలాభము. ఇష్టమిత్రగోష్ఠి, విసాదక్రీడాసక్తి. ఆశ్లేష-యత్నీకృత కార్యాలస్యము. 28 బంధుదర్శనము, అమితాహార భక్షణము. ఇష్టమిత్రగోష్ఠి, శుచియైన వస్త్రధారణ 1 బంధుదర్శనము, ధనలాభము.

సింహం:

మఘ, పుబ్బ, ఉత్తర 1 పాదము.

ఈ వారము వ్యయముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది, జయప్రదమైన కాలము. స్త్రీ లాభము సమకూరుతుంది. సుఖము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని ఇనుమడించిన భీతి, దుఃఖము, అనారోగ్యము, వ్యసనము సంప్రాప్తమవుతవి. మఘ- మనోవిభ్రాంతి. 28 బంధుదర్శనము, అన్యకులజులతో పరిచయము. 29 ఇష్టమిత్రగోష్ఠి బద్ధకము. పుబ్బ- రాజకీయ వ్యవహార జయము. 29 బంధుదర్శనము, భోజనమువల్ల నీరసము. ఇష్టమిత్రగోష్ఠి, మత్తు. ఉత్తర- రాజకీయ వ్యవహార జయము. 29 బంధుదర్శనము, సాధుజన సందర్శనము. 30 ఇష్టమిత్రగోష్ఠి, విచిత్రవస్తుసందర్శనము.

కన్య:

ఉత్తర 2, 3, 4 పాదములు, హస్త, చిత్త 1, 2 పాదములు.

ఈవారము ప్రమోదముతో ప్రారంభమై సుఖాంతమవుతుంది. సంపత్ప్రదమైన కాలము. ఆభరణప్రాప్తియుంటుంది. సంతోషము ఎడతెగకుండా ఉంటుంది. కాని హాని, భీతి, అనారోగ్యము, ధననష్టము, పీడ సంప్రాప్తమవుతవి. హస్త- మహామహులమైత్రి. 30 బంధుదర్శనము, మృదుమధురపదార్థభక్షణము ఇష్టమిత్రగోష్ఠి, చోరభీతి. చిత్త-స్వాధికారాభివృద్ధి. 26ఇష్టమిత్రగోష్ఠి వింతవార్తలను వినుట. 30బంధుదర్శనము, దూరవార్తాశ్రవణము, 31 ఇష్టమిత్రగోష్ఠి ఉల్లాసము.

తుల:

చిత్త 3, 4 పాదములు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదములు.

ఈవారము లాభముతో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. శత్రువులు నశించిపోతారు. లాభము అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని అనారోగ్యము, ద్విగుణీకృత క్లేశము, ద్విగుణీకృత వ్యయము, దరిద్రదశ సంప్రాప్తమవుతవి. 26, 27, 28 తేదీలు మంచివి. స్వాతి - స్వప్రజ్ఞాకార్యాలోచనము. 26 బంధుదర్శనము ధనవ్యవహారములో ఆలోచన. 27 ఇష్టమిత్రగోష్ఠి, అన్యసహాయాపేక్ష. 31 బంధుదర్శనము, నాట్యదర్శనము. విశాఖ - అకారణ శత్రుత్వము. 27 బంధుదర్శనము, ధనలాభము, ఇష్టమిత్రగోష్ఠి సాహసకార్యాచరణము. 31 ఇష్టమిత్రగోష్ఠి, క్రీడావిలాసము.

వృశ్చికం:

విశాఖ 4వ పాదము, అనూరాధ, జ్యేష్ఠ.

ఈవారం వ్యాకులత్వముతో ప్రారంభమై ప్రమోదముతో అంతమవుతుంది. సంపత్ప్రదమైన కాలము. శుభప్రాప్తియుండగలదు. కాని ఆపద, భీతి, వైరము, హాని, క్లేశము, చిత్తచాంచల్యము సంప్రాప్తమవుతవి. 29, 30 తేదీలు మంచివి. అనూరాధ - ఆత్మబంధువైవమ్యము. 27 బంధుదర్శనము రాజజనసల్లాపము. 28 ఇష్టమిత్రగోష్ఠి శయ్యాభోగము. 1 బంధుదర్శనము, మానసోల్లాసము. ఇష్టమిత్రగోష్ఠి క్రీడాలోలత్వము. జ్యేష్ఠ- ప్రాణమిత్రవైషమ్యము. 28 బంధుదర్శనము అప్రియవార్తాశ్రవణము. ఇష్టమిత్రగోష్ఠి స్వకార్యానుకూల్యము. 1 బంధుదర్శనము సంగీత సరససల్లాపములు.

ధనుస్సు:

మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పాదము.

ఈవారము వ్యయముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సంపత్ప్రదమైన కాలము. లాభప్రదమైన కాలము. సుఖము ఇనుమడించియుంటుంది. కాని లోకుల దృష్టిలో తేలికతనము, సంతాపము, కలహము, హాని, విడువని వ్యయము సంప్రాప్తమవుతవి. 31, 1 తేదీలు మంచివి. మూల-ధనవిషయమై ప్రయత్నము. 28 బంధుదర్శనము తొందరమాటలు 29 ఇష్టమిత్రగోష్ఠి మనోవైకల్యము. పూర్వాషాఢ - మిత్రజనవశకార్యానుకూలత. 29 బంధుదర్శనము చంచలమనస్సు. ఇష్టమిత్రగోష్ఠి అనవసర ప్రసంగములు ఉత్తరాషాఢ-ఆకస్మిక రాజసన్మానము. 29 బంధుదర్శనము కఠిన సంభాషణ. 30 ఇష్టమిత్రగోష్ఠి, చపలత్వము.

మకరం:

ఉత్తరాషాఢ 2, 3,4 పాదములు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదములు.

ఈవారము లాభముతో ప్రారంభమై వ్యయకులత్వంతో అంతమవుతుంది. శుభప్రదమైన కాలము. లాభము ఇనుమడించి యుంటుంది. సంపద అవిచ్ఛిన్నముగా ఉంటుంది. కాని పొరపాటులు, ఆపద, త్రిపుట సంప్రాప్తమవుతవి. 26, 27 తేదీలు మంచివి. శ్రవణం - మిత్రజన సహాయము. 30 బంధుదర్శనము, స్త్రక్కాధారణము. ఇష్టమిత్రగోష్ఠి, మందవ్యవహారములు. ధనిష్ఠ - నూతన కార్యనిర్మాణము. 26 ఇష్టమిత్రగోష్ఠి భువనకార్యజయత్నము. 30 బంధుదర్శనము సంఘములో గౌరవము. 31 ఇష్టమిత్రగోష్ఠి స్త్రీ సల్లాపము.

కుంభం:

ధనిష్ఠ 3, 4 పాదములు, శతభిషం, పూర్వాభాద్ర 1, 2, 3 పాదములు.

ఈ వారము ధనప్రాప్తితో ప్రారంభమై వ్యయముతో అంతమవుతుంది. సౌఖ్యప్రదమైన కాలము. కాని నిర్బంధ పరిస్థితి, దుఃఖము, ముప్పిరిగొన్న భీతి, వైకల్యము, శోకము, సంప్రాప్తమవుతవి. 31, 1 తేదీలుతప్ప తక్కిన అన్ని రోజులూ మంచివే. శతభిషం - ప్రయత్నముతో కార్యసాధనము. 26 బంధుదర్శనము, ధనవిషయమై ప్రయత్నము. 27 ఇష్టమిత్రగోష్ఠి మనఃశాంతిన్యము 31 బంధుదర్శనము పర్తకజనస్నేహము, పూర్వాభాద్ర - ఆకస్మిక ధనవ్యయము. 27 బంధుదర్శనము ధనలాభము. ఇష్టమిత్రగోష్ఠి ఉష్ణము లేక జ్వరపీడ. 31 ఇష్టమిత్రగోష్ఠి చిత్రవస్త్రధారణ.

మీనం:

పూర్వాభాద్ర 4 వ పాదము, ఉత్తరాభాద్ర, రేవతి.

ఈవారము నష్టముతో ప్రారంభమై లాభముతో అంతమవుతుంది. సుఖప్రదమైన కాలము. అదృష్టము కలసివస్తుంది. లాభము ద్విగుణీకృతముగా ఉంటుంది. కాని అనారోగ్యము, క్లేశము, శత్రుభీతి, స్థానచలనము సంప్రాప్తమవుతవి. 29, 30, 31, 1 తేదీలు మంచివి. ఉత్తరాభాద్ర-విచిత్ర వస్తులాభము. 27 బంధుదర్శనము సత్పురుష సహవాసము. 28 ఇష్టమిత్రగోష్ఠి నిర్హేతుక శత్రుత్వము 1 బంధుదర్శనము ధనలాభము ఇష్టమిత్రగోష్ఠి స్త్రీ సౌఖ్యము. రేవతి-రాజకీయ వ్యవహారభీతి. 28 బంధుదర్శనము మందబుద్ధి. ఇష్టమిత్రగోష్ఠి ఉత్సాహము. 1 బంధుదర్శనము ధనలాభము.

రాష్ట్ర కేంద్ర గ్రంథాలయము

హైదరాబాదులో వున్న రాష్ట్ర కేంద్ర గ్రంథాలయములో 1961 ఫిబ్రవరి నెలలో వున్న పాఠకుల సంఖ్య 28 164 జారీ చేసిన పుస్తకాలు 11.8.7. బాలల విభాగంలో 2765 మంది పాఠకులకు 8520 గ్రంథాలు జారీ చేయబడినవి. సభ్యుల సంఖ్య 1696. వారికిచ్చిన గ్రంథాలు 2650.

PHILIPS ఫిలిప్స్ సైకిల్

ఫిలిప్స్ సైకిళ్ళు చూడ్డానికి అందంగా ఉంటాయి. తొక్కడానికి అతి మృదువుగా మనోయానంగా ఉంటాయి. నేటి ఉత్సాహవంతులైన యువకుల అవసరాలకు తగినట్టుగా ప్రత్యేకం నిర్మించబడిన సైకిలు. అచ్చమైన ఇంపైన ఉక్కుతో ఎంత చెడతొక్కినా తట్టుకునేటట్లు తయారైంది.

ప్రపంచమంతటా సుమారు 70 సంవత్సరాల నుంచి ప్రశస్తిని పొందుచున్న ఫిలిప్స్ సైకిళ్లు నేడు టి. ఐ. సైకిల్స్ వారి సరికొత్త ఫ్యాక్టరీలో అతి ఖచ్చితంగా నిర్మింపబడుతున్నాయి.



టి. ఐ. సైకిల్స్ ఆఫ్ ఇండియా, మద్రాసు

ఆకాశవాణి

హైద్రాబాదు-ఎ

మంగళవారం, మార్చి 28

406.4 మీ (740 కిలోసై)

ఉ: 6-30 సుప్రభాత్ కార్యక్రమ వివరణ, 6-40 భక్తిరంజని, 7-0 తె-వా, 7-15 విజయవాడ వలె, 7.45 సంగీత శిక్షణ, 8-00 ఆ-వా, 8-15 హిం-వా, 8-30 ఎస్. వి. పాటన్‌కర్: వయొలిన్, 8.45 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము 1-00 ఎస్. వి పాటన్‌కర్: వయొలిన్, 1-15 సుగమ సంగీత్, 1-50 తె- వా, 2-00 హైదరాబాద్ వలె, 2-10 ఉ-వా, 2-20 హైదరాబాదు వలె, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6-00 స్థానిక ప్రకటనలు, 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 కన్నడ శ్రోతలకు, 7-00 తె-వా, 7-15 మరాటీ శ్రోతలకు, 7-30 సాహిత్య నందిని సంస్కృతి, 7-45 శ్రోతల ఉత్తరాలకు జవాబులు (హిందీ) 7-50 ప్రసంగము(ఉర్దూ) 8-00 శ్రోతలు కోరినపాటలు, 8-30 మీరా బెనర్జీ: తుమ్రీ 8-45 వయొలిన్, యుగళం 9-00 అం-వా, 9-15 ఉ-వా, 9-30 బృందగానం 9-45 వయొలిన్ యుగళం. 10-00 మీరాబెనర్జీ: ఖయాల్, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

హయిద్రాబాదు-బి

49.02 మీ (6120 కిలోసై)

ఉ: 6-30 హైదరాబాద్ ఎ వలె 8-45 ప్రసార సమాప్తి.

50.66 మీ (9720 కిలోసై)

మ: 12-30 హైద్రాబాద్ ఎ వలె. 2-00 వయొలిన్, 2-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

60.12 మీ (4990 కిలోసై)

సా: 6-00 హైద్రాబాద్ ఎ వలె 6-15 గ్రామస్థుల కార్యక్రమము 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 హైదరాబాద్ ఎ వలె, 7-45 వీణ, 8-00 హైద్రాబాద్ ఎ వలె, 9-15 ఎ. కె. సి నటరాజన్: క్లారినెట్ 9-30 హరిత (విజయవాడ మండికిలే) 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

విజయవాడ

857.1 మీ (840 కిలోసై)

ఉ: 6-30 శుభోదయం ప్రసార విశేషాలు, 6-40 భక్తిరంజని, 7-00 తె-వా, 7-15 ఆకాశ్వ ప్రభాకరమూర్తి, 7-45 సంగీత శిక్షణ 8-00 అం-వా, 8-15 హిం-వా, 8-30 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము (హైద్రాబాదు మండికిలే) 1-00 వేరంటం, 1-30 లలిత సంగీతం, 1-50 తె-వా, 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సా: 6.00 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు, 6-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-00 తె-వా, 7-15 గ్రామస్థుల కార్యక్రమము, 7-30 సాహిత్య నందిని, 7-45 బొమ్మరిల్లు పాటలు, 8-00 ఆకాశ్వ ప్రభాకర మూర్తి. 8-30 కల్పలత - శ్రోతలు కోరిన పాటలు, 9-00 అం-వా, 9-15 పుస్తకపఠన, 9-30 అగ్రుత్య ప్రదానం, 10-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

సైకిల్ రిక్షాల సంఖ్య

తగ్గింపు ప్రస్తుతానికి నిలుపుదల

హైద్రాబాదు, మార్చి 26

సైకిల్ రిక్షాల సంఖ్యను తగ్గించాలని ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయాన్ని అమలు జరపకుండా ప్రస్తుతానికి ఆపివుంచవలసిందని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ రామోదరం సంజీవయ్య మొన్న ఉత్తర్వులు జారీ చేసినట్లు తెలుస్తున్నది.

ఈ ఉత్తర్వులు చేయుటకు ముందు ఆయనవద్దకు రాష్ట్ర సైకిల్ రిక్షా రవాణా సంస్థ ప్రతినిధులు రాయబారం వెళ్ళి యీ రవాణాల సంఖ్యతగ్గించటమనేది జరిగితే దానిమీద ఆధారపడి జీవిస్తున్న పేదల ఉపాధికి భంగం వాటిల్లగలదని చెప్పటం జరిగింది.

పులినిచంపితే బహుమతి

హైద్రాబాద్, మార్చి 21

ఆదిలాబాదు జిల్లా నిర్మల్ అటవీ ప్రాంతంలో కోంటబల్లి గ్రామపరిసరాలందు ఒక పులి తిరుగుతూ 18-11-60 నమనిషిని కరచి చంపిందని తెలిసింది. దాన్ని చంపిన వారికి రు. 25 ల బహుమతి ఇవ్వబడుతుందని ప్రధాన అటవీ సంరక్షణాధికారి ప్రకటించారు. చంపినట్లు రుజువుగా పులి చర్మాన్ని చూపడమేగాక, చంపానన్న తేదీ మొదలుకొని మూడుమాసాలలోగా మరల ఎవరూ పులివాత పడినట్లు తెలియరాదు. తరువాత చంపిన వారే చర్మాన్ని అట్టిపెట్టుకోవచ్చు.

పంచాయతీ రాజ్యం, సాంఘిక సంక్షేమ సంస్థలు

మహిళా సంక్షేమ సలహా సంఘం సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 26

పంచాయతీ రాజ్యం నెలకొల్పబడడముతో, స్త్రీలు, బాలల సంక్షేమ కార్యక్రమాలతోసహా అన్ని అభివృద్ధి కార్యక్రమాలూ పంచాయతీ సంస్థల ఆధ్వర్యత క్రిందికి వస్తాయని కేంద్ర సమాజాభివృద్ధి, సహకార శాఖా మంత్రి శ్రీ ఎస్. కె. డే నిన్న ఇక్కడ అన్నారు. అయితే చట్టబద్ధంగా నిర్దేశింపబడిన ప్రాధాన్యాలను మార్చకుండా, ప్రజాస్వామికీకరణ కార్యక్రమం అమలు జరుగుతున్నచోట్ల పంచాయతీ రాజ్య సంస్థలను నివారించేందుకు కొన్ని రక్షణలు అవసరమని శ్రీ డే చెప్పారు.

కేంద్ర సమాజాభివృద్ధి సహకార మంత్రిత్వ శాఖకు అనుబంధించివున్న మహిళా సంక్షేమ సలహా సంఘానికి శ్రీ డే అధ్యక్షులు. నిన్న ఇక్కడ జరిగిన ఆ సంఘం తృతీయ సమావేశంలో ప్రసంగిస్తూ, ఆయన కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి కృషిని కొనియాడారు. పంచాయతీ సంస్థల కార్యక్రమాలతో సమన్వయం కుదుర్చుకుని, వాటి సహకారంతో సంక్షేమ సంస్థలు తమ కార్యక్రమాలను నిర్వహించాలని ఆయన ఉద్బోధించారు. కొన్ని ప్రత్యేక తరహా కార్యక్రమాలను అమలు జరిపించేందుకు గాను గ్రామ సీమలలో అనేకస్వచ్ఛంద సంస్థలు ఏర్పడడము అవసరమని ఆయన అన్నారు.

పంచాయతీ సంస్థలకూ, స్వచ్ఛంద సంస్థలకు మధ్య సరియైన సంబంధాలు ఏర్పరచడం అవసరమనీ, స్త్రీల కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ, వాటిని పర్యవేక్షించే బాధ్యత పంచాయతీ సంస్థలకూ, ఆ కార్యక్రమాల నిర్వహణ బాధ్యత మహిళా మండలులకూ వుండాలనీ శ్రీ డే సూచించారు.

కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి అధ్యక్షురాలు, శ్రీమతి దుర్గాబాయి దేశముఖ్ ప్రసంగిస్తూ, కేంద్రమంత్రి వెలిబుచ్చిన అభిప్రాయంతో ఏకీభవించారు. స్వచ్ఛంద సంస్థలూ, పంచాయతీ సంస్థల మధ్య సంపూర్ణ సౌహార్దముండాలనీ, ఆ రెండు సంస్థలు తమ కార్యక్రమాలను సమన్వయ పరుచుకుంటూ కృషి చేయాలనీ ఆమె అన్నారు.

అన్ని బ్లాకులలోనూ స్వచ్ఛంద సంస్థలను పటిష్ఠం చేయాలని (ఆమె) శ్రీమతి దేశముఖ్ ఉద్ఘాటించారు. స్వచ్ఛంద సంస్థలను కూడా వికేంద్రీకరించడానికి తాను సుముఖంగానే వున్నాననీ, గ్రామాలలోని స్వచ్ఛంద సంస్థల శాఖలు తామే వ్యవహారాలను చూసుకోగలగడము హర్షణీయమనీ ఆమె చెప్పారు.

అర్జెంటైనాలో భారత రాయబారి

పదవీ నియామక పత్రాల సమర్పణ

న్యూఢిల్లీ, మార్చి 26

అర్జెంటైనాకు భారత రాయబారిగా నియమితులైన జనరల్ జాకారిసింగ్ బాల్ 1931 మార్చి 22 వ తేదీన బ్యూనోస్ ఎయిర్సులో ప్రభుత్వ భవనంలో జరిగిన ప్రత్యేక ఉత్సవంలో అర్జెంటైనా అధ్యక్షులు శ్రీ ఆర్టురో ఫ్రాన్‌డిజీకి తమపదవీ నియామక పత్రాలు అందజేశారు. ఆయన ఆ సందర్భంలో శ్రీ ఫ్రాన్‌డిజీకి భారత ప్రభుత్వం యొక్క భారత ప్రజల యొక్క శుభాకాంక్షలను అందజేశారు. అందుకు సమాధానం ఇస్తూ భారత రాయబారికి తమపూర్తి సహకారాన్ని అందజేయగలమని ఫ్రాన్‌డిజీ హామీ ఇచ్చారు.

అఖిలభారత సర్వోదయ సమ్మేళనం

ఉంగుటూరులో

ఏప్రిల్ 18 నుండి 20 వరకు

హైదరాబాదు, మార్చి 21

18 వ అఖిలభారత సర్వోదయ సమ్మేళనం ఏర్పాట్లకై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం లక్షరూపాయలను మంజూరు చేసింది.

ఏలూరులకు 30 మైళ్ళ దూరంలో నున్న ఉంగుటూరులో ఏర్పాటయ్యే ఈ సమావేశం ఏప్రిల్ 18 నుంచి 21 వరకు జరుగుతుంది.

రాష్ట్రపతి, ఉపరాష్ట్రపతి, ప్రధాన మంత్రి ఈ సమావేశానికి హాజరుకాగలరనుకుంటున్నారు.

విరుగాక దేశమంతటి నుంచి దాదాపు రెండు వేల మంది ప్రతినిధులు ఈ సమ్మేళనానికి హాజరవుతారని భావించబడుతున్నది.

ఏప్రిల్ 19 నుండి ఒక వారం రోజుల పాటు అఖిలభారత ఖాదీ గ్రామీణ పరిశ్రమల ప్రదర్శనాన్ని కూడా ఏర్పాటు చేస్తున్నారు.

గర్భ నిరోధానికి ఆయుర్వేద మందులు

కాన్పూరులో పరిశోధన

కేంద్రకృషి

న్యూఢిల్లీ, మార్చి 26

ఆయుర్వేద మందులలో గర్భనిరోధానికి పనిచేసేవి ఏవైనా వున్నాయో మేమో తెలుసుకొనడానికి వైద్య పరిశోధకులు కృషి చేస్తున్నారు. కమల, అన్న పేరుతో వాడుకలోవున్న కంపిల్లక అన్నార్ అన్న ఆయుర్వేద ఓషధులు గర్భనిరోధానికి పనికి రాగలవు.

లక్నోలోని కింగ్ జార్జి వైద్య కళాశాలకు చెందిన డాక్టరు ఎ ఎల్. గుప్తాల్. ఆయన సహచరులు ఆ మందును ఎలుకలపై ఉపయోగించి ప్రయోగాలు జరుపుతున్నారు. ఎలుకలకు దానిని ఉపయోగించగా గర్భము రాలేదట. మరికొంత పరిశోధన జరిపితే ప్రయోజనకరమైన ఫలితాలు చేకూరగలవు.

కలపదుకాణాలలో అగ్ని ప్రమాదం

మాలకుంటలో

రూ. 10 వేలు నష్టం

హైదరాబాదు, మార్చి 26

మాలకుంట పద్ద వున్న కొన్ని కలప దుకాణాలకు మొన్న రాత్రి అగ్ని ప్రమాదం సంభవించి అన్నీ బూడిదయినాయి. 5 గంటల పాటు శ్రమపడి అగ్ని నిర్వాపక దళాలు మంటల నదుపులోకి తెచ్చాయి ఈ ప్రమాద కారణంగా 10 వేల రూపాయలు నష్టం వాటిల్లినట్లు అంచనా వేయబడింది

ఖాదీ, గ్రామోద్యోగ పథకాల అభివృద్ధి

తృతీయ ప్రణాళికలో

రు. 8. కోట్లు ప్రత్యేకింపు

బొంబాయి, మార్చి 26

తృతీయ ప్రణాళిక కాలంలో ఖాదీ, గ్రామోద్యోగ పథకాల అభివృద్ధికై రు.81 కోట్లు ఖర్చు పెట్టబడునని మహారాష్ట్ర సర్వోదయనాయకుడు మొన్న ఇచట విలేఖరులకు తెలిపారు. ఈ మొత్తంలో రు 20 కోట్లు గ్రామోద్యోగపథకాలపై మిగతా రు. 61 కోట్లు ఖాదీ అభివృద్ధికై వినియోగించబడును.

'విద్యావనం'లో హిందీతరగతులు

ఏప్రిల్ 15నుంచి పునః ప్రారంభం

పామర్రు, మార్చి 26

గత 25 సంవత్సరాలనుంచి ఆంధ్రదేశంలో హిందీ భాషా వ్యాప్తికి అనన్యకృషిసల్పి, అనేక వందలమంది విద్యార్థి, విద్యార్థినులను తర్ఫీదు చేసి, హిందీప్రచార క్షేత్రంలో అమిత ఖ్యాతిని ఆర్జించిన శ్రీ యలమంచిలి వెంకటేశ్వరరావుగారు "విద్యావనం" లో హిందీతరగతులను ప్రారంభించబోతున్నారు.

విద్యావనం, కృష్ణా జిల్లాలో పామర్రుకు మైలున్నర దూరంలో కొండిపర్రు గ్రామానికి సమీపంలో ప్రకృతి సౌందర్యంతో అలరారే పుల్లేటికాల్వ ప్రక్కన స్వంతభవనాలలో వున్నది

ఇటీవల కొన్ని చేతిపరిశ్రమల స్థాపనవిషయంలో శ్రద్ధవహించడంలో నిమగ్నమై వున్నకారణాన శాశ్వతికంగా హిందీతరగతులు నిర్వహించడం ఆపివేశారు

1961 ఏప్రిల్ 15వతేదీనుంచి తిరిగి హిందీతరగతులు ఇక్కడ నడుస్తాయి.

అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులు సహకారంతో శ్రీ వెంకటేశ్వరరావుగారు "ప్రాథమిక్" నుంచి "విశారద్" (హిందీ టైపింగ్ కోర్సు) వరకు హిందీతరగతులు నిర్వహిస్తారు. "భూషణ్" ప్యాసైన విద్యార్థులు విశారద్ లో చేరవచ్చును.

ఇతర వివరాలకు శ్రీయలమంచిలి వెంకటేశ్వరరావు, విద్యావనం, పామర్రు పోస్టు, కృష్ణాజిల్లాకు వ్రాయవచ్చును.

ఏలూరు మున్సిపాలిటీ

హోదా పెంచుతూ

ప్రభుత్వ ఉత్తర్వు

ఏలూరు, మార్చి 21

ఏలూరు పురపాలక సంఘం హోదాను పెంచుతూ ప్రభుత్వం ఒక ఉత్తర్వును జారీ చేసింది. ఇది మార్చి 16 నుండి అమలులో వుంటుంది

ఇటీవలి జనగణన ప్రకారం ఏలూరు పట్టణ జనాభా. 1,00,882 ఉ మున్సిపాలిటీ పాలిత జనాయం రూ. 11 లక్షలు.

హైద్రాబాదు కెమికల్స్ & ఫర్టిలైజర్స్ లిమిటెడ్

ప్రకటన

(956 కంపెనీల చట్టపు 412 (2) సెక్షన్ ప్రకారం)

30-6-1962 వరకు కంపెనీ మేనేజింగ్ డైరెక్టరుగా శ్రీ ఎస్. భగవాన్‌దాస్ ఎ ఎఫ్.ఐ.ఎ.పి.ఐ.ఎ.ఎస్. గారి నిబంధనల పెంచుటకుగాను మరియు కేంద్ర ప్రభుత్వ మంజూరితో డైరెక్టర్ల బోర్డు అంగీకారము ప్రకారము వారికి ప్రతిఫలము నిచ్చుటకు 1956 కంపెనీల చట్టము 269 మరియు 310 సెక్షన్ ప్రకారము కేంద్ర ప్రభుత్వమునకు దరఖాస్తు తయారు చేయబడుచున్నదని ఇందు మూలమున కంపెనీ సభ్యులకు తెలియజేయడమైనది.

హైద్రాబాద్ కెమికల్స్ అండు ఫర్టిలైజర్స్ లిమిటెడ్: తరపున.

ఎం. ఎఫ్. మసూద్

స్పెషల్ ఆఫీసర్.

ప్రకటన

ఇందుమూలముగా వ్యవసాయ సంబంధిక వస్తువుల వ్యాపారస్తులెల్లరికి తెలియపరచుట యేమనగా 1961వసం: ఏప్రిల్ 31వ తేదీలోపుగా తమ తమ మార్కెటు లైసెన్సులను, క్రొత్త ఆర్థిక సంవత్సరమగు 1961-62కు, మార్పుచేయించుకొనవలయును. పైచెప్పబడిన తేదీలోపుగా మార్పు చేయించుకొనినచో 15 వ మే 1961 వరకు లైసెన్సు ఫీజులో 50% రిమానాతో వసూలు చేయబడును. ఆ పిదప మార్పుచేయించినచో లైసెన్సు ఫీజు ఎంతోనో అంతే రిమానాతో 31వ మార్చి 1962 వరకు వసూలు చేయబడును.

క్రొత్తగా లైసెన్సు తీసుకొనగోరువారు తమ తమ వ్యాపారము ప్రారంభించిన 3 మాసములలోపుగా లైసెన్సు పొందవలెను. అటు పిదప తీసుకొనినచో లైసెన్సు ఫీజు అంత రిమానా వసూలుచేయబడును.

చైర్మన్

మార్కెటు కమిటి. హైద్రాబాదు.

నవవారము

తెలుగువారి

ఘుంఘుట్

(హిందీ)

నిర్మాత, దర్శకుడు. రామానంద్ సాగర్.

సంగీతం. రవి.

తా: వీనాదాయ్, ఆసాపరేఖ్, భారత్ భూషణ్, ప్రదీప్ కుమార్, ఆగ, కన్హయలాల్, మినో ముంతాజ్.

బసంత్ హైద్రాబాద్ (కాచిగూడ బస్‌స్టాప్ వద్ద) ఆటలు: 3.30, 6-30 మరియు 9-30.

అజంతా సికింద్రాబాద్ ఆటలు: 6 30 9-30

బసంత్ టాకీస్‌లో ప్రతిరోజు ఉ: 10-0 నుండి 12-0 గం: మధ్యన, ఆటల సమయములలో ఉన్నత తరగతులకు అడ్వాన్సు బుకింగ్.

(Bahar)

సెంట్రల్ రైల్వే

1-4-61నుండి అమల్లోకివచ్చే సెంట్రల్ రైల్వే

కొత్త టైంటేబిల్స్

1-4-1961 నుండి అమల్లోకివచ్చే సెంట్రల్ రైల్వే టైంటేబిల్స్‌లోని ముఖ్యాంశాలు ఇవి:

అదనపు సెక్షనల్ బోగీల ఏర్పాటు

ఖండ్వా - కాచిగూడాల మధ్య 581 డౌన్/552 అప్ మరియు 551-డౌన్/582 అప్ రైళ్ళలో మూడోక్లాసు త్రూ బోగీ.

48 డౌన్/ 45 అప్ రైళ్ళ వేళలలో మార్పు మూలముగా హైదరాబాద్-మద్రాసు, మద్రాస్-హైదరాబాద్‌ల మధ్య నడిచే సెక్షనల్ బోగీలు ఖమ్మం దిగువ వద్దగల నడుస్తాయి.

హైదరాబాద్-మద్రాస్ బోగీ 471 డౌన్/ 19 డౌన్ రైళ్ళద్వారా.

మద్రాస్-హైదరాబాద్ బోగీ 17 అప్ / 888 అప్ రైళ్ళద్వారా.

ఈ రెండు సెక్షనల్ బోగీల్లో ఒకటి రేణిగుంటకు పోయి అక్కడి నుండి తిరిగివస్తుంది.

షోలాపూర్-రాయచూర్ ల మధ్య రాను పోను దిగువ తీరున ఒక మూడోతరగతి బోగీ ఏర్పాటుచేయబడుతుంది:

షోలాపూర్-రాయచూర్ 829/884 ద్వారా.

రాయచూర్-షోలాపూర్ 828 ద్వారా.

హైదరాబాదు-ఢిల్లీ మరియు హైదరాబాదు-మద్రాసు:

17 డౌన్, 18 అప్ జనతా ఎక్స్‌ప్రెస్ వేళల్లో మార్పు ఫలితంగా హైదరాబాద్-ఢిల్లీ, హైదరాబాద్-మద్రాసు త్రూ బోగీలు దిగువ విధంగా నడుస్తాయి.

(1) హైదరాబాద్ - ఢిల్లీల మధ్య బోగీ 887 డౌన్/ 17 డౌన్ మరియు 18 అప్/ 472 అప్ రైళ్ళద్వారా.

(2) హైదరాబాద్-మద్రాసుల మధ్య బోగీ 471 డౌన్/ 18 అప్ మరియు 17 డౌన్/ 888 అప్ రైళ్ళద్వారా.

హైదరాబాద్-ఢిల్లీల మధ్య రైళ్ళు నడిచే సమయం వరుసగా 8 గంటల 45 నిమిషాలు, 4 గంటల 10 నిమిషాలు తగ్గించబడింది. అలాగే మద్రాసు-హైదరాబాద్‌ల మధ్య సమయం 3 గంటల 25 నిమిషాలు తగ్గించబడింది

అలహాబాద్-ఝాన్సీల మధ్య ప్రస్తుతం 528 డౌన్/ 27 డౌన్, 28 అప్/ 522 అప్‌ల ద్వారా నడుస్తున్న సెక్షనల్ బోగీ యిక 528 డౌన్/ 839 డౌన్ 890 అప్/ 522 అప్‌ల ద్వారా నడుస్తుంది.

ఝాన్సీ- లక్నోల మధ్య 529/111, 112/530 రైళ్ళ ద్వారా ఒక మూడో తరగతి బోగీ నడుస్తుంది.

బొంబాయి-నికింద్రాబాద్‌ల మధ్య యిప్పుడు 9 డౌన్/ 888/47 మరియు 48/880/10 అప్ ద్వారా నడుస్తున్న మూడోక్లాసు సెక్షనల్ బోగీ యిక 18/888/887, 889/884/ 14 అప్ రైళ్ళద్వారా నడుస్తుంది.

మహ్మదాబాద్- బిదర్- రాయచూర్‌ల మధ్య 485/884, 888/488 రైళ్ళద్వారా ఒక మూడోతరగతి బోగీ నడుస్తుంది.

హైదరాబాద్-భద్రాచలముల మధ్య ఒక అదనపు 3 వ క్లాస్ బోగీ ప్రయోగాత్మకమై యీ దిగువ తీరున నడుస్తుంది:

హైదరాబాద్-భద్రాచలం రోడ్—47/465 ద్వారా.

భద్రాచలం-హైదరాబాద్—468/48 ద్వారా.

ప్రస్తుతం నాగపూర్-జబల్పూరుల మధ్య 17 అప్/ 88 డౌన్‌ల ద్వారాను జబల్పూరు-నాగపూర్‌ల మధ్య 84 అప్/ 18డౌన్‌ల ద్వారాను నడుస్తున్న సెక్షనల్ బోగీ యిక వరుసన 881 అప్/ 857 డౌన్, 509 అప్/ 892 డౌన్‌ల ద్వారా నడుస్తుంది.

ప్రస్తుతం 84 అప్/ 27 డౌన్ (ఎస్ ఆర్ 48), ఎస్ ఆర్ 47 (సి ఆర్ 28 అప్)/ 88 డౌన్‌ద్వారా నడుస్తున్న బిలాస్‌పూర్-వారణాసి సెక్షనల్ బోగీ యిక బిలాస్‌పూర్-అలహాబాద్‌ల మధ్య మాత్రమే యీ దిగువ రైళ్ళ ద్వారా నడుస్తుంది

బిలాస్‌పూర్-అలహాబాద్ 84 అప్/ 889 డౌన్.

అలహాబాద్-బిలాస్‌పూర్ 890 అప్/ 28 డౌన్.

ఆకోలా-కాచిగూడాల మధ్య 581/564, 513/562 ద్వారా నడుస్తున్న సెక్షనల్ బోగీ రద్దుచేయబడుతుంది.

16 డౌన్/ 16 అప్ గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్ రైళ్ళద్వారా ప్రస్తుతం వారానికి నాల్గు రోజులు నడుస్తున్న ఏ.సి కండిషన్డు సర్వీసు యికపై మూడు సార్లే అంటే ఎక్స్. మద్రాసు ఆదివారాలు, మంగళవారాలు, గురువారాలు- అలాగే ఎక్స్. న్యూఢిల్లీ ఆదివారాలు, మంగళవారాలు, గురువారాలు నడుస్తుంది.

హింగోలీ-ఖండ్వా లింకు పూర్తికావడంతో ఖండ్వా- పూర్ణాల మధ్య యీ దిగువ వేళ అప్రకారం చేరుగా ఫ్యాసింజరు బండి నడుస్తుంది

581 డౌన్				582 అప్	
గం.	ని.			గం.	ని.
9	00	డి.	ఖండ్వా	ఎ.	19 15
16	05	ఎ.	ఆకోలా	డి.	12 10
17	00	డి.	ఆకోలా	ఎ.	11 35
1	45	ఎ.	పూర్ణా	డి.	2 20

ఈ రైళ్లకు పశ్చిమ రైల్వేలోని 69 అప్, 70 డౌన్ రైళ్లతో ఖండ్వా వద్ద 552 అప్, 551 డౌన్ గోదావరీవాలీ ఎక్స్‌ప్రెస్ రైళ్లతో పూర్ణావద్ద కనెక్షన్లు ఉంటాయి.

పల్వాల్- ఢిల్లీలమధ్య సాయంత్రపు ప్యాసింజెర్ సర్వీసు ఏర్పాటు నిమిత్తం 863 డౌన్ ఆగ్రా కంటోన్మెంటు- ఢిల్లీ ప్యాసింజెర్ వేళలు దిగువ వద్ధతిని సవరించబడ్డాయి.

		863 డౌన్
ఆగ్రాకంటోన్మెంట్	డి.	11 - 00
పల్వాల్	డి.	14 - 25
న్యూఢిల్లీ	ఎ.	16 - 20
	డి.	16 - 47
ఢిల్లీ	ఎ.	17 - 00

కొత్తగా రైళ్లు ఆగుస్థలాలు:

908 డౌన్, 904 అప్ బొంబాయి- పూనా మెయిల్ బండ్లు తాలేగాం వద్ద ఆగుతాయి.

రైళ్లు ఆగుట రద్దు చేయబడిన స్థలాలు:

నం. 57 డౌన్/ 58 అప్ పంజాబ్‌కోట్. ఎక్స్‌ప్రెస్ రైళ్లు- రావెర్, బీకానీయా

నం. 15 డౌన్/ గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్ రైలు- కర్నూల్, బళ్లారి

నం. 16 అప్ గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్ రైలు- కర్నూల్, బళ్లారి

నం. 3 డౌన్, 4 అప్ [illegible] రైలు- తాలేగాం

1.4 1961 నుండి [illegible] మెయిల్, [illegible]

రైలుబండ్ల రాకపోకల వేళల్లోని ముఖ్యాంశాలు

1 డౌన్/ 2 అప్ కలకత్తా మెయిల్ (నాగపూర్ మీదుగా)

గం.	ని.			గం.	ని.
19-10		డి.	బొంబాయి వి. టి.	ఎ.	09-45
11-00		ఎ.	నాగపూర్	డి.	16-55

[illegible] డౌన్/ [illegible] అప్ పంజాబ్ మెయిల్

16-15		డి.	బొంబాయి వి. టి.	ఎ.	18-30
20-30		ఎ.	ఢిల్లీ	డి.	7-15

7 డౌన్/ 8 అప్ కలకత్తా మెయిల్ (అలహాబాద్ మీదుగా)

20-15		డి.	బొంబాయి వి. టి.	ఎ.	18-15
20-30		ఎ.	అలహాబాద్	డి.	10 40

9 డౌన్/ 10 అప్ బొంబాయి- మద్రాసు మెయిల్

22-30		డి.	బొంబాయి వి. టి.	ఎ.	12-55
14-30		ఎ.	రాయచూర్	డి.	5-30

11 డౌన్/ 12 అప్ బొంబాయి- మద్రాసు ఎక్స్‌ప్రెస్

14-45		డి.	బొంబాయి వి. టి.	ఎ.	12-55
5-20		ఎ.	రాయచూర్	డి.	21-55

13 డౌన్/ 14 అప్ బొంబాయి- మద్రాసు సైక్లిక్లీ జనతా ఎక్స్‌ప్రెస్

10-05		డి.	బొంబాయి వి. టి.	ఎ.	19-40
00-40		ఎ.	రాయచూర్	డి.	4-25

15 డౌన్/ 16 అప్ గ్రాండ్‌ట్రంక్ ఎక్స్‌ప్రెస్

20-30		డి.	విజయవాడ	ఎ.	4-05
7-15		ఎ.	న్యూఢిల్లీ	డి.	18-45

17 డౌన్/ 18 అప్ మద్రాసు- ఢిల్లీ జనతా ఎక్స్‌ప్రెస్

8-05		డి.	విజయవాడ	ఎ.	23-25
21-55		ఎ.	ఢిల్లీ	డి.	10-15

21 డౌన్/ 22 అప్ మద్రాసు- న్యూఢిల్లీ ఎ. సి. ఎక్స్‌ప్రెస్

1-35		డి.	విజయవాడ	ఎ.	1-25
10-20		ఎ.	న్యూఢిల్లీ	డి.	17-00

27 డౌన్/ 28 అప్ బొంబాయి-వారణాశి ఎక్స్‌ప్రెస్

6-30		డి.	బొంబాయి వి. టి.	ఎ.	21-30
7-15		ఎ.	అలహాబాద్	డి.	17-30

29 డౌన్/ 30 అప్ బొంబాయి-హౌరా ఎక్స్‌ప్రెస్ (నాగపూర్ మీదుగా)

20-30		డి.	బొంబాయి వి. టి	ఎ.	7-00
18-30		ఎ.	నాగపూర్	డి.	12-40

31 డౌన్/32 అప్ ఝాన్సీ- లక్నో మెయిల్

18-25		డి.	ఝాన్సీ	ఎ.	14-05
17-50		ఎ.	కాన్పూర్	డి.	9-35

39 డౌన్/ 40 అప్ బొంబాయి-నాగపూర్ ఎక్స్‌ప్రెస్

14-05		డి.	బొంబాయి వి. టి.	ఎ.	15-35
7-20		ఎ.	నాగపూర్	డి.	21-30

41 డౌన్/42అప్ బొంబాయి-హౌరా సైక్లిక్లీ జనతాఎక్స్‌ప్రెస్

22-00		డి.	బొంబాయి వి. టి	ఎ.	5-15
00-22		ఎ.	అలహాబాద్	డి.	2-30

46 డౌన్/ 45 అప్ హైదరాబాదు-హౌరా ఎక్స్‌ప్రెస్

22-50		డి.	హైదరాబాద్	ఎ.	10-20
7-30		ఎ.	విజయవాడ	డి.	00-10

57 డౌన్/ 58 అప్ పలాస్-కోట ఎక్స్‌ప్రెస్

23-00		డి.	బొంబాయి వి. టి.	ఎ.	6-00
6-25		ఎ.	న్యూఢిల్లీ	డి.	21-50

331 డౌన్/ 332 అప్ వాడి-హైదరాబాదు ఎక్స్‌ప్రెస్

4-00		డి.	వాడి	ఎ.	23-25
9.00		ఎ.	నికింద్రాబాద్	డి.	18-40

301 డౌన్/ 302 అప్ డక్కన్ క్వీన్

17-10		డి.	బొంబాయి వి. టి.	ఎ.	10-30
20-20		ఎ.	పూనా-డి.	డి.	7-25

303 డౌన్/ 304 అప్ బొంబాయి-పూనా మెయిల్

17-50		డి.	బొంబాయి వి. టి.	ఎ.	11-30
21-50		ఎ.	పూనా	డి.	7-35

305 డౌన్/ 306 అప్ డక్కన్ ఎక్స్‌ప్రెస్

7-15		డి.	బొంబాయి వి. టి.	ఎ.	19-05
11.00		ఎ.	పూనా	డి.	15-15

307 డౌన్/ 308 అప్ బొంబాయి-పూనా ఎక్స్‌ప్రెస్

8-15		డి.	బొంబాయి వి. టి.	ఎ.	21-10
12-15		ఎ.	పూనా	డి.	17-00

309 డౌన్/ 310 అప్ బొంబాయి-పూనా జనతా ఎక్స్‌ప్రెస్

15-30		డి.	బొంబాయి వి. టి.	ఎ.	10-10
19-10		ఎ.	పూనా	డి.	6-30

551 డౌన్/ 552 అప్ కాచిగూడా-మన్మాడ్ గోదావరీ వ్యాలీ ఎక్స్‌ప్రెస్

17-15		డి.	కాచిగూడా	ఎ.	12-05
9-15		ఎ.	మన్మాడ్	డి.	20-00

4 వ సంయుక్త వారము
షా ఫిలిమ్స్ వారి
వీరాధివీరుడు
తా: సావిత్రి, శివాజీగణేశన్, పండరీబాయ్, పద్మిని, ప్రియదర్శిని.
ప్రభాత్ చిత్రా లక్ష్మి
హైదరాబాద్. నికింద్రాబాద్ వరంగల్
ప్రతిరోజు 2 ఆటలు: 6-30, 9-30.
(KRISHNA) —వాణి ఫిలిమ్స్ విడుదల.

నేడే చూడండి. నేడే చూడండి.

నట్టువరాంగుల నాట్యనిపుణతనుగాంచి అనందించండి
వీర సామ్రాజ్యం
వైజయంతిమాల, సరోజాదేవి, S. V. రంగారావు, తెమిసీగణేశన్ మొ॥
కమల్ హైద్రాబాదు
ప్యారడైజ్ సికింద్రాబాదు
నేడు 2 ఆటలు: 6-15, 9-30.
—నవయుగ విడుదల.

స్థానికవార్తలు

విద్యానగర్ లోని శ్రీరామ భక్త సమాజము ఆధ్వర్యాన జరుగుతున్న శ్రీ సీతారామకళ్యాణమహోత్సవముల సందర్భముగా 27 వ తేదీన సాయంత్రం శ్రీ మతి కమలాసుబ్బారావు గానం భక్త వేమన- హరికథ, (శ్రీ సుబ్రహ్మణ్య భాగవతార్) 28 వ తేదీన రాత్రి పానుగంటి విరచిత "పాదుకా పట్టాభిషేకము" నాటకం, 29 వ తేదీ రాత్రి లవకుశ - హరికథ (శ్రీ ఖండవల్లి భానుమూర్తి) 30 న అన్నదానము ఏర్పాటయ్యాయి.

— —

శ్రీ సీతారామకల్యాణోత్సవముల (చిత్రటాకీసువద్ద - సికింద్రాబాదు) సందర్భముగా 27 వ తేదీ సోమవారంనాడు సాయంత్రం 7 గంటలకు శ్రీ నేతి శ్రీ రామశర్మ - (ఆర్టిస్టు, ఆలిండియా రేడియో, హైదరాబాదు) పాటకచేరీ, రాత్రి 9.30 లకు శ్రీ బుర్రాశివరామకృష్ణ శర్మచే భక్త రామదాసు హరికథ ఏర్పాటైనవి.

భారత దేశంలో పర్యటిస్తున్న అమెరికన్ కర్షకుల బృందంలోని ఒక అమెరికన్ రైతు యువతి ఢిల్లీసమీపాన ఒక గ్రామంలో గ్రామీణపు పెళ్లి కూతురు దుస్తులుధరించి వినోదిస్తున్నది.

సైక్లింగ్

కలకత్తాలో జరిగినజాతీయసైక్లింగ్ పోటీలలో మహారాష్ట్ర జట్టు 82 పాయింట్లు సాధించి ప్రథమ స్థానము పొందింది. ఆ తరువాత రైల్వే 27 పాయింట్లు, వైమానికదళం 15 పాయింట్లు, బీహార్ అయిదు పాయింట్లు, తూర్పుపంజాబుజట్టు ఐదు పాయింట్లు పశ్చిమ బెంగాల్ జట్టు పది పాయింట్లు సాధించినవి. యీపోటీలు గతిక మైదానంలో జరుపుటచే ఆరుగురు పోటీదారులు క్రింద పడిపోయి గాయములకు గురి అయ్యారు. రిఫరీలు సరిగా లేరని కొన్ని రాష్ట్రముల వారు అక్షేపణలు చేసి. కొన్నిపోటీల మంది కొంతమందిని విరమింప చేయడం జరిగింది.

కొన్నిముఖ్యమైన పోటీలఫలితాలుఇవి:

పురుషులు:- 100 మీ (స్ప్రింట్) 1. శ్రీ జె. జాటివాలా (15.08 సె) మహారాష్ట్ర. 2. శ్రీ పి. ఇరాని (మహారాష్ట్ర) 3. శ్రీ మెదిలాల్ (రైల్వే) 4000 మీ:- 1. శ్రీ అమర్ సింగ్ (1 ని.57 సె) బీహార్. 2. శ్రీ చతన్‌హరి (వైమానిక దళం) 3. శ్రీ యస్. వంతకె (మహారాష్ట్ర). స్త్రీలు:- 500 మీ (స్ప్రింట్): 1. కుమారి వై. లడకీ (మహారాష్ట్ర) 19.4 సె; 2 యస్. మాత్‌కోలమ్ (మహారాష్ట్ర). 2000 మీ:- 1. కుమారి వై. లడక్ (మహారాష్ట్ర) 18.4 సెకండ్లు. 2 కుమారి యస్. మాత్‌కోలమ్ (మహారాష్ట్ర). బాలురు:- 1000 మీ:- 1. శ్రీ యస్. భగ్వాగర్ (మహారాష్ట్ర) 16.06 సె. 2. శ్రీ జడ్. రహమాన్ (పశ్చిమ బెంగాల్). 4000 మీ:- (లాప్‌రేస్) 1. శ్రీ రవీంద్ర పాల్ సింగ్ (ఉత్తరభారత్) 26 పా. 2. శ్రీ రాయ్ పెండోజ్ (మైసూరు).

ముగింపు రోజు జరిగిన ఆఖరుపోటీ 81 మైళ్ళ మారాధన్‌లో 28 సంవత్సరాల మహారాష్ట్ర యువకుడు శ్రీ యమ్. ఇరాని ప్రథమస్థానాన్ని పొందాడు. వీరి కాలము 4 గం॥ 14 ని॥ 40 సె

1962 అఖిలభారత జాతీయపోటీలు బెంగుళూరులో 62, జనవరి, మధ్యభాగంలో జరుపుటకుగాను నిర్ణయించబడింది.

కబాడీ

ఈరోజునుండి ఖమ్మంమెట్టు జిల్లా వైరా గ్రామంలో ఆంధ్రప్రదేశ్ కెడుగుడు పోటీలు ప్రారంభమగును. అందుమొత్తం 18 జట్లు పాల్గొంటున్నవి. లక్ష్మీపురం, సిరిపురం, ఎమ్మార్కూరు, కొత్తగూడెం, మధిర, పెదల మొ॥ గ్రామాలనుంచిజట్లుపోటీ చేస్తున్నవి. యీపోటీలలో పాల్గొనుటకు గాను చిక్కడపల్లి. హైదరాబాదు నుంచి "స్నేహ సమాజ్" జట్టు బయలుదేరి వెళ్ళారు. యీజట్టుకు శ్రీ జి కృష్ణ, నాయకులుగనూ, శ్రీ టి కె. వి. రామన్ ఉపనాయకులుగను నిర్ణయించబడ్డారు. ఈ జట్టులో శ్రీయుతులు సత్తయ్య, వి. శ్రీనివాసరావు, బాబూరావు, చందర్ గౌడ్, రామిరెడ్డి, ఇందర్‌సింగ్, శీతారామ్ హైనన్ కలరు. భారతజాతీయ క్రీడగా పరిగణిస్తున్న "కబాడీ"ఆటను పదలేసి, పాత కెడుగుడు ఆటకే ప్రాధాన్యం యివ్వడం సమంజసంగాదు.

ఫుట్ - బాల్

క్విలన్‌లో జరిగిన యున్నిమెమోరియల్ ఫుట్-బాల్ అంతిమ పోటీలో ఇంటల్ సెంటర్ సెంట్రల్ పోలీస్, హైదరాబాదును 2-1 గోలులతో ఓడించింది. మొదట్లో సెంట్రల్ పోలీస్ జట్టే గోలు చేసింది రెండవ అర్ధాంతములో రెజిమెంటల్ సెంటర్ రెండు గోలులు చేసి ట్రోఫీను చేజట్టింది.

భారత దేశములో పర్యటిస్తున్న ఇండోనేషియా వైమానికదళం జట్టును, ఢిల్లీలో భారతవైమానికదళం జట్టు 8 1 గోలులలో ఓడించింది. బొంబాయిలో జరిగిన రెండవపోటీలో ఇండోనేషియా జట్టు, భారత నౌకాదళం జట్టును 2-1 గోలులతో ఓడించింది.

టెన్నిస్

ఆస్ట్రేలియా టెన్నిస్ బృందము వచ్చే నెలలో భారతదేశం పర్యటించనున్నది. యీజట్టు భారతదేశపు జట్టుతో మూడు టెస్టు పోటీలు ఆడనున్నది. కలకత్తాలో ఏప్రియల్ 8, 9 మరియు 10 వ తేదీలు, ఢిల్లీలో 11. 12 మరియు 13 వ తేదీలు, మద్రాసులో 15, 16 మరియు 17 వ తేదీలలో యీ పోటీలు జరుపబడుతాయి. భారత టెన్నిస్ జట్టుకు శ్రీ రామనాథ కృష్ణన్ నాయకత్వం వహించనున్నారు వీరు గాక శ్రీయుతులు జె. ముఖర్జీ, ప్రేమ్‌జిత్‌లాల్ లనుకూడా ఎన్నిక చేశారు.

శ్రీ యుతులు ఆర్. కృష్ణన్, ప్రేమ్‌జిత్‌లాల్, మరియూ జె. ముఖర్జీ డేవిస్‌కప్ తూర్పుమండలపోటీ ఇండోనేషియాతో ఆడుటకుగాను జకార్తా బయలుదేరి వెళ్ళారు. యీ పోటీలు యీనెల 26, 27 మరియు 28వ తేదీల వరకూ జరుగగలవు. ఇండోనేషియా పై విజయం చేజట్టిన భారత్, మండల అంతిమ పోటీ మే 6, 7 ఎనిమిదవ తేదీలలో కలకత్తాలో ఆడవలసి ఉంటుంది.

1961 - 62; 1962 - 63 ఆసియా టెన్నిస్ పోటీలు భారత దేశములో జరుపవలసిందిగా అంతర్ దేశీయ టెన్నిస్ ఫెడరేషన్ భారత్‌ను కోరినట్లు తెలిసింది.

హాకీ

అఖిలభారత స్త్రీల హాకీ సంఘ అత్యవసర సర్వ సభ్య సమావేశము యీనెల 22 వ తేదీ లక్నోలో జరుగగా అందుకొన్ని అంశాలలో భిన్నాభిప్రాయములు రాగా అయిదుగురు సభ్యురాండ్రు బయటకు నడవడం జరిగింది. కుమారి కె సప్రూ, కుమారి జరిన్ కూపర్, కుమారి కె. జందేవై శ్రీమతి దేశముఖ్‌లు, సంఘ అధ్యక్షురాలు, లేడీ కార్యదర్శినులఅనుమతిలేకుండా పత్రికా ప్రతినిధులకు తప్పుడు వార్తలను అందించినందులకుగాను, సంఘ అధ్యక్షురాలు సస్పెండుచేసింది. సంఘ అధ్యక్షురాలు పంజాబ్ స్త్రీల సంఘమును కూడా తాత్కాలికముగా భారత సంఘంనుంచి తొలగించడము జరిగింది.

రైఫిల్ - షూటింగ్

మూడవ అఖిల భారత రైఫిల్ - షూటింగ్ పోటీలు ఆలీఫ్‌నగర్ (హైదరాబాదు) మిలిటరీ రైఫిల్ రేంజి వారిచే నిర్వహించబడ్డాయి. అందు పురుషుల పోటీలలో త్రిమల్లిరీ, ఇ. యమ్ ఇ. సెంటరు ప్రథమ స్థానము పొందింది. ఈ జట్టు కు రోమ్ ఒలింపిక్స్‌లో పాల్గొన్న మేజర్ ఖీమా నాయకత్వం వహించారు. ఈ జట్టు విజయానికి, మూడుమార్లు రాష్ట్రపతి బంగారు పతకం పొందిన హవల్దారు ముఖర్జీ కారకులు. బాలుర పోటీలలో మదర్సా-ఆలియా పాఠశాల విద్యార్థి శ్రీ మహమ్మద్ ఆరీఫ్ విజయము గాంచారు.

--- [ఏకా]

విజయవాడ నీటిసరఫరా పథకం

హైదరాబాద్, మార్చి 26

విజయవాడ నీటి సరఫరా పద్ధతి యితరపట్టణాలకన్నా బాగున్నప్పటికీ దానిని యింకా మెరుగు పరచుట జరుగుచున్నదని, విజయవాడలో నీటి ఎద్దడి వున్నదని శ్రీయుతులు వి.విశ్వేశ్వరరావు, పి. పెద్దన్న ప్రవేశ పెట్టిన వాయిదా తీర్మానంపై ముఖ్యమంత్రి శ్రీ డి. సంజీవయ్య శాసనసభలో చెల్లించారు. ముఖ్యమంత్రి ప్రకటనా సంతరం సభ్యులు తీర్మానమును నిరాకరించారు.

నీటిఎద్దడి విషయంలో ప్రజారోగ్య ఇంజనీర్ నగరాన్ని పరిశీలించి ఒక నివేదిక సమర్పించారని, ఎలక్ట్రిక్ చేతిపంపులకు నీటినివాడుట, దాదాపు 100 లారీలను నల్లాలనీటితోకడుగుట, నల్లాల శాక్‌ల దొంగిలింపువల్ల రాత్రి అంతా నీరు వృధాపోవుటముఖ్యకారణాలుగా ఆ నివేదికలో పేర్కొనబడినవని ముఖ్యమంత్రి చెప్పారు.

"1961-62 లో నీటి పంపకపద్ధతిని అధునాతనం చేయుటకు పురపాలక సంఘం రు. 1877 లక్షల వ్యయాన్ని చేపట్టగలదు. నగర నీటి సరఫరా విషయంలో వ్యక్తిత్వం అశ్రద్ధ వహించిందనుట పొరపాటు. హైదరాబాద్‌లో తప్పవిజయవాడలోవంటినీటిసౌకర్యం రాష్ట్రంలో మరెచ్చటనూ లేదు" అని ముఖ్యమంత్రి అన్నారు.

— —

కాచీగూడా రోడ్డుమీద యీనెల 19న టాక్సీక్రిందపడ్డ డంకన్ అనే యువకుడు మొన్న రాత్రి ఉస్మానియా ఆస్పత్రిలో మృతిచెందాడు

చైనా ఉప ప్రధాని ఇండోనేషియా పర్యటన

పెకింగ్, మార్చి 26

చైనా ఉప ప్రధాని, విదేశాంగ మంత్రి యగు మార్షల్ చెన్ యి ఈ ఉదయం బయలుదేరి ప్రత్యేక విమానంలో ఇండోనేషియా పర్యటనకై వెళ్ళారు.

8 వ వారము
ఉదయా స్టూడియోస్ వారి
సీత
(తెలుగు)
(లవకుశ గాథ)
సంగీతం: ఎమ్. రంగారావు
సాగర్
హైదరాబాద్
ఆటలు: 6-0, 9-30 గం॥
(Trupix) —విజయవిడుదల.

6 వ సంయుక్త వారము
శ్రీ రాజరాజేశ్వరి ఫిలిం కంపెనీ వారి
ఉషా పరిణయం
రాయల్
హైదరాబాద్
రాజేశ్వర్
సికింద్రాబాద్
ఆటలు: 6-00, 9-30.
మార్కండేయ- వరంగల్
—తక్షణఇండియా విడుదల.
(Trupix)

నేటి రాత్రి నేటి రాత్రి
సినీ ప్రేమికుల అభిమాన చిత్రం
బసంత్ పిక్చర్స్ అండ్ హోమివాడియా సమర్పించు మహత్తర మహోజ్వల ద్విభాషా చిత్రం:

జబక్
(పూర్తి గేవాకలర్ చిత్రం)
తా॥ శ్యామ, మహిపాల్, మన్‌హర్ దేశాయ్, అచలసచదేవ్, సహీర.
నిర్మాత, దర్శకుడు: హోమివాడియా. సంగీతం: చిత్రగుప్త.
(హిందీ చిత్రం) అశోక్- హైదరాబాద్
నేడు 8 ఆటలు: 8-15, 6-30, 9-30 గం॥
(తెలుగు చిత్రం) మనోహర్- సికింద్రాబాద్
నేడు 2 ఆటలు: 6-30, 9-30.
తదుపరి మార్పు:- మార్కండేయ- వరంగల్
—డిస్ట్రిబ్యూటర్స్: చిత్రా.

Edited [illegible] and Published by N. Narotham Reddy [illegible] for the Golkonda Publication Ltd Colo[illegible] Printing Press Hyderabad (A. P.)